కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
గురువారం 25 జనవరి 2024 | 11పేజీలు

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని

# పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



2 లో..

420 హామీలు అమలు చేయకపోతే

# బట్టలు ఊడదీసి నిలబెడుతాం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- అబద్దాలతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది
- గుంపు మేస్త్రీ రేవంత్ రెడ్డి సీఎం అయ్యిండు
- బిజేపివి దిగజారుడు రాజకీయాలు



2 లో..

ముత్యంపేట చక్కర కర్మాగారాన్ని

# తిరిగి ప్రారంభిస్తాం

- రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- ప్రభుత్వం రియల్ ఎస్టేట్ కంపెనీ కాదు..
- అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలు అమలు చేసిన ప్రభుత్వం మాది..

సూర్య జగిత్యాల ప్రతినిధి:

8 లో..





శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో

# ఘనంగా పూర్ణాహుతి

- ముఖ్య అతిథులుగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

సూర్య ధర్మపురి:

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో గత వారం జరుగుతున్న వేద పారాయణం, వేద హవన కార్యక్రమాలలో ఆఖరి ఘట్టమైన పూర్ణాహుతి కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆద్వర్యంలో, శ్రీ ప్రేమికవరద వేద పరిపాలన సభ హైదరాబాద్ వారి నేతృత్వంలో గత వారం రోజులుగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయ ప్రాంగణంలో 21 మంది వేదపండితులచే జరిగిన ఈ కార్యక్రమంలో చివరి (మిగతా 2లో)

కేటీఆర్‌తోనే

# బీఆర్ఎస్ నాశనమైంది

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2 లో..



- పదవి కోసం కేసీఆర్ ను టార్చర్ చేసిన చరిత్ర కేటీఆర్‌ది
- కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు డిపాజిట్ రాదు
- వేములవాడ, కొండగట్టు దేవాలయాలకు నిధులు ఏవి...???
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

1నుండి 19 సంవత్సరాల పిల్లలలో నులిపురుగులను నివారించేందుకు ఫిబ్రవరి 12 న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవమును జిల్లాలో పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలకు నులి పురుగులు ఉన్నట్లయితే రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, కడుపునొప్పి వంటి వాటితో బాధపడతారని అందువల్ల వారు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు గాను ఈ సంవత్సరం ఫిబ్రవరి 12న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల 3,47,523 మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను అందజేయుటకు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు 924, ప్రైవేట్ జూనియర్ కళాశాలలో 64, అంగన్వాడి కేంద్రాలు 777 మొత్తం1765 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని గురించి పిల్లలకు ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహించాలని, అదే విధంగా ముందుగానే పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల వివరాలను సేకరించి వాటి ప్రకారం ప్రతి విద్యార్థికి మాత్రలను అందేలా చూడాలని తెలిపారు. పాఠశాలలోని విద్యార్థుల ముఖం, కాళ్లు, చేతులపై తెల్లని మచ్చలు ఏర్పడినట్లయితే వెంటనే డాక్టర్ల ద్వారా ప్రత్యేక క్యాంపులను నిర్వహించాల్సిందిగా సూచించారు. జిల్లాలోని ప్రతి పాఠశాలలో చేతులు, కాళ్ళు శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన ఆహారాన్ని సేకరించడం వంటి నిబంధనలు అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి లలితాదేవి, డిఆర్డిఓ శ్రీలత, డిడబ్ల్యుఓ సరస్వతి, పిడి మెప్మా రవీందర్, జడ్పీ సీఈఓ పవన్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, యూనిసెఫ్ అధికారి అతుల్ నిగమే, డాక్టర్ సుజాత, డాక్టర్ జవేరియా డిప్యూటీ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ నేతినియల్, డిపిఆర్ఓ కలీం, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ ప్రకాష్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# 420 హామీలు అమలు చేయలేకపోతే బట్టలు ఊడదీసి నిలబెడుతాం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

420 హామీలు అమలు చేయలేకపోతే కాంగ్రెస్ పార్టీ నాయకులను బట్టలు ఊడదీసి నిలబెడుతామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సంచలన వాఖ్యలు చేసారు. కరీంనగర్ లో ఏర్పాటు చేసిన సోషల్ మీడియా వారియర్స్ సమావేశంలో కేటిఆర్ పాల్గొని మాట్లాడుతూ చాలా మంది చిత్ర విచిత్రంగా మాట్లాడుతున్నారు...మొన్నటి ఫలితం మనం ఇంట్లో దుప్పటి కప్పుకునేలా ఉందని అనుకోవద్దని అన్నారు.కేవలం 1.85 శాతం ఓట్లతేడాతో ఓడిపోయాం.వన్ థర్డ్ సీట్లు గెలుచుకున్నాం... 14 సీట్లలో స్వల్ప ఓట్లతేడాతో ఓడిపోయామని.. దరిద్రమైన ఓటమికాదని..ప్రజలు మనల్ని చీకొట్టినట్లు కాదని అన్నారు.సెంటిమెంట్ తో కాంగ్రెస్ గెలిచిందితప్ప...మనవాళ్ళు మంచోళ్ళు కాదని ఓడించలేదని అన్నారు.కాంగ్రెస్ ఇచ్చింది ఆరు గ్యారెంటీ హామీలు కాదు, 420 హామీలు.. బిసి డిక్లరేషన్, రైతు డిక్లరేషన్, మహిళా డిక్లరేషన్ ఇలా అన్ని కలిపి హామీలు 420 ఉన్నాయి, 420 హామీలు అమలు చేయలేకపోతే బట్టలు ఊడదీసి కొడుతామని అన్నారు.అబద్దాలతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది..గుంపు మేస్త్రీ రేవంత్ రెడ్డి సీఎం అయ్యిండు...గుంపు మేస్త్రీ దావోస్ కు పోయి అబద్ధాలతో అడ్డగోలు మాట్లాడారని అన్నారు.రైతు బంధు పడలేదంటే చెప్పుతో కొడుతా అంటున్నారు కాంగ్రెస్ నాయకులు..రైతుబంధు పడిని రైతులు చెప్పుతో కోడుతారో ఓటుతో కొడుతారో ఆలోచించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం 45 రోజుల్లో అనేక మందిని శత్రువులుగా చేసుకుందని అన్నారు. ఆర్టీసీ ఫ్రీ బస్ తో మహిళా సోదరుమణులు కొట్టుకుంటున్నారు.కరీంనగర్ కు చెందిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫ్రీ బస్ పెట్టే ముందు ఆలోచించరా?..అని అన్నారు.కోటి 57 లక్షల మంది 18 ఏళ్ళ పైబడిన మహిళలు వున్నారు. వారందరికీ నెలకు 2500 ఇవ్వాలి... లేకుంటే సోషల్ మీడియా వేదికగా తాటతీయాలని సూచించారు.కేసిఆర్ తయారు చేసిన ముగ్గురం మాట్లాడితేనే ఇలా ఉంటే కమాండర్ దిగితే ఎలా ఉంటుందో ఆలోచించండి అని అన్నారు.కాంగ్రెస్ అడ్డగోలు హామీల ఇచ్చి తప్పించునేందుకు గుప్పిగంతులు వేస్తుందని అన్నారు.ఇక బిజేపి దిగజారుడు రాజకీయాలు చేస్తుంది.ఐదేళ్ళలో బండి సంజయ్ ఏం చేశారో చెప్పాలని అన్నారు. రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి ఏక్ నాథ్ షిండే గా మారకతప్పదని...కాంగ్రెస్ బిజేపి ఒక్కటే అని అన్నారు.బిజేపి బిఆర్ఎస్ ఒక్కటే అయితే మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ ,గజ్వేల్, దుబ్బాక, హుజురాబాద్ లో బిఆర్ఎస్ ఎవరిమీద గెలిచిందని ప్రశ్నించారు.ఎవరు ఎవరితో ఉన్నారు.. ఎవరు ఎవరికి బీ టీమ్ చెప్పండి..ఎవరు ఎవరితో అక్రమ సంబందాలు ఉన్నాయి.. ఎవరు ఎవరితో అంటకాగుతున్నారో అర్థం చేసుకోవాలని అన్నారు.ప్రతి మండలంలో వార్ రూమ్ పెట్టుకుని సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని అన్నారు.ప్రజలను కించపరిచేలా భావోద్వేగాలతో సోషల్ మీడియా మెస్సెజ్ లు పెట్టవద్దని...ప్రజలను మోసం చేసిన నాయకులను చూశాం... నాయకులను మోసం చేసిన ప్రజలను చూశామని సోషల్ మీడియా లో మెస్సెజ్ పెట్టడం మంచిది కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి,ఎమ్మెల్యే గంగుల కమలాకర్,మాజీ ఎంపీ వినోద్ కుమార్,ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకే రవి శంకర్,సతీష్ బాబు ,నాయకులు చల్మడ లక్ష్మి నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఘనంగా పూర్ణాహుతి

(మొదటి పేజి తరువాయి)

రోజైన మహాపూర్ణహుతి అక్రమానికి రాష్ట్ర ఐటి పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని వారు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన సాంప్రదాయ ప్రకారం వీరికి మేళ తాళాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి కొండ సురేఖ లు మాట్లాడుతూ. లక్ష్మణ్ కుమార్ ఆద్వర్యంలో గత 7 రోజులుగా నిర్వహిస్తున్న వేద పారాయణం, హవనం కార్యక్రమంలో తమను భాగస్వాములను చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ధర్మపురికి సంబందించిన పలు సమస్యలను తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని, వాటన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తామని, ధర్మపురినీ టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయడంలో



ప్రభుత్వం నుండి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

**- లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ**

ధర్మపురిలో వేద పారాయణం నిర్వహించాలని సంకల్పించినపుడు తాను మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి కొండ సురేఖ దృష్టికి తీసుకువెళ్లగా కార్యక్రమ నిర్వహణకు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారన్నారు, గత వారం రోజులుగా ఎంతో భక్తి శ్రద్ధలతో వేద పారాయణం, హవనం నిర్వహించడం జరిగిందన్నారు. ధర్మపురి ప్రజలు ఏళ్ల వేళల ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఇంత పవిత్రమైన హెూమ కార్యక్రమం నా ఆద్వర్యంలో నిర్వహించడం నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నామని, ధర్మపురినీ టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలని, నైట్ కాలేజ్ లో ఉపాధ్యాయుల సంఖ్యను పెంచాలని, ధర్మపురి ప్రజలకు శాశ్వత త్రాగు నీరు అందించే విషయంలో వాటర్ గ్రిడ్ నీ ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి కొండ సురేఖ లను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష, మున్సిపల్ చైర్మన్ సంగి సత్యమ్మ, కమిషనర్ రమేష్, నియోజక వర్గ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, దేవాలయ ఈవో సంకటాల శ్రీనివాస్, రేనివేషన్ కమిటీ సభ్యులు ఇందారపు రామన్న, వేముల నరేష్, అర్చకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌తోనే బీఆర్ఎస్ సర్వనాశనమైంది

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కేటీఆర్ తోనే బీఆర్ఎస్ సర్వనాశనమైందని... పదవి కోసం కేసీఆర్ ను టార్చర్ చేసిన చరిత్ర కేటీఆర్ ది అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ అన్నారు.కరీంనగర్ లో మీడియాతో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ తుంటి విరిగి కింద పడ్డాడో కేటీఆర్ పడేసిండో పాపం కేసీఆర్ కొడుకువల్ల ఎంత బాధపడుతున్నడో అని, కేటీఆర్ లెక్క నేను ప్యారాచూట్ లీడర్ ను కాదు.. అయ్య పేరు చెప్పుకుని మంత్రిని కాలేదని అన్నారు. కేటీఆర్ నోరు హద్దులో పెట్టుకుని మాట్లాడు అహంకారంతో వ్యవహరిస్తే బుద్ది చెబుతాం అని అన్నారు.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిపై కేసీఆర్ తో చర్చకు సిద్ధమని అన్నారు.రాబోయే కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ది మూడో స్థానమే బీఆర్ఎస్ కు డిపాజిట్ రాదని అన్నారు. వేములవాడ రాజన్న లేదా కొండగట్టు అంజన్న సన్నిధి వద్ద చర్చకు సిద్ధమని అన్నారు. కేటీఆర్ ఇంకా అధికారంలో ఉన్నానని భావిస్తున్నడు అదే అహంకారం కన్పిస్తోందని.. కేసీఆర్ పాలనలోని అరాచకాలను, అవినీతిని బయటపెట్టిందే బీజేపీ%ూ% అందుకే జనం ఆ పార్టీని బొందపెట్టారని అన్నారు.అయినా సిగ్గు లేకుండా అరువు జిల్లా నేతను తీసుకొచ్చి మొరుగుతున్నడని అన్నారు.ఇక్కడున్న సోకాల్డ్ మేధావి(వినోద్ కుమార్) టిప్పర్ దరఖాస్తులు పంపిండు తప్ప%ూ% ఒక్క పని చేయలేదని



అన్నారు. కేసీఆర్ కుటుంబానికి ఆయన ఉపయోగపడ్డారే తప్ప కరీంనగర్ కు చేసిందేమీ లేదని అన్నారు. కరీంనగర్.. జగిత్యాల, కరీంనగర్ వరంగల్ జాతీయ రహదారి పనులకు నిధులు తెచ్చిందెవ రు? ..ఆయన ఎంపీగా ఉన్నన్నాళ్లు కరీంనగర్ వరంగల్ రోడ్డు అధ్వాన్నంగా ఉండి యాక్సిడెంట్స్ అవుతుంటే ఎన్నడైనా నిధులు తెచ్చినవా? అని ప్రశ్నించారు. కేంద్ర మంత్రితో మాట్లాడి కరీంనగర్..వరంగల్, కరీంనగర్.. జగిత్యాల, ఎల్కతుర్తి%ూ%సిద్దిపేట జాతీయ రహదారి విస్తరణ పనులసహా రోడ్ల నిర్మాణం కోసం దాదాపు రూ.8వేల కోట్లకు పైగా నిధులు తెచ్చిందెవరు? మీ అయ్య తెచ్చిండా?....తెచ్చింది నేనే కదా?...కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ నిధులు తెచ్చింది నేనే కదా. తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణానికి నిధులు తెచ్చింది నేనే కదా%ూ%?శాతవాహన యునివర్శిటీకి అటానమస్ హెూదా, ఎస్సారార్ కాలేజీకి 12బీ హెూదా తెచ్చిందెవరు? నేనే కదా%ూ% మీ అయ్య తెచ్చిండు అనుకున్నవా? అని ప్రశ్నించారు.2015లో కరీంనగర్ ను స్మార్ట్ సిటీ కింద గుర్తించి రూ.196 కోట్లు మంజూరు చేస్తే.. ఆ నిధులను 4 ఏళ్లపాటు మళ్లించిన మూరు?లు బీఆర్ఎస్ నేతలని అన్నారు.కేంద్రం విసిగిపోయి 2019 ఆగస్టులో ఒకసారి, నవంబర్ లో మరోసారి లేఖ రాసింది నిజం కాదా? మీరు నిధులు ఎందుకు దారి మళ్లిస్తున్నరు? మీరు వాటిని ఖర్చు చేయడంతోపాటు మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తరా? లేదా? అని నిలదీసిన మాట వాస్తవం కాదా?...2020లో మళ్లీ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసి నిలదీసినా ఎందుకు పట్టించుకోలేదు? అప్పుడు ఈ మేధావి ఏం చేసిండు? సీఎంను గల్లా పట్టుకుని ఎందుకు నిలదీయలేదు? ఎందుకని ప్రశ్నించారు. వేములవాడలోనే మీ అయ్య పెళ్లి చేసుకున్నడు కదా%ూ% ఏటా రూ.వంద కోట్ల చొప్పున రూ.400 కోట్లు ఇస్తానన్నడు%ూ% కొండగట్టు, ధర్మపురి, కాళేశ్వరం ఆలయాలకు రూ.100 కోట్ల చొప్పున ఇస్తానని హామీ ఇచ్చిండు.. ఎందుకు ఇయ్యలేదని అన్నారు.

# తప్పిపోయిన బాలికను తల్లి చెంతకు చేర్చిన ఎఎస్సై వెంకటరమణ

**సూర్య ముస్తాబాద్**

ముస్తా బాద్ గ్రామానికి చెందిన డొక్క స్వప్న కూతురు నందిని (3)అనునామే ఇంటి నుండి ఆడుకుంటూ ముస్తాబాద్ లో ఏడుస్తూ అటు ఇటు తిరుగు తుండగ స్థానికుల సమాచారము మేరకు ముస్తాబాద్ పోలీసులు



బాలికను తన తల్లికి అప్పగించారు.బాలికను గుర్తించి తన తల్లికి అప్పజెప్పిన ఎఎస్సై వెంకట రమణ,కానిస్టేబుల్ బాల శ్రీనివాస్, కుమార్ లను ఎస్సై అభినందించాడు.

# దశలవారీగా మున్సిపల్ సమస్యల పరిష్కారం

## -ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల మున్సిపల్ లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించుకుందామని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సమావేశంలో



03 అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపినారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యుల సమస్యలు తెలుసుకొని అట్టి సమస్యలను రాబోవు రోజుల్లో దశల వారీగా పరిష్కరిస్తామని తెలి పారు. చైర్ పర్సన్ అన్నం లావణ్య మాట్లాడుతూ సభ్యులు వారి వార్డ్ లోని ప్రజలచే మునిసిపల్ కు చెల్లించవలసిన పన్నులను వెంటనే చెల్లించే విధంగా సహకరించాలని కోరారు. అలాగే సమావేశంలో కోరుట్ల పట్టణంలో అగ్ని ప్రమాదాలు జరిగినపుడు వెంటనే నివారించుటకు అగ్ని మాపక కేంద్రం కోరుట్లలో ఏర్పాటు చేయుటకు



కౌన్సిల్ తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపుటకు సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలోవైస్ చైర్మన్ గడ్డమిది పవన్, మున్సిపల్ కమిషనర్ %ు%. రాజేశ్వర్, డి ఈ అభినయ్, ఏ ఈ %జీ%.లక్ష్మి, టి పి ఓ %సా%. ప్రవీణ్ , టి పి ఎస్ రమ్య , మేనేజర్ %జు%. శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్ , జే ఏ ఓ శివ , కౌన్సిలర్లు ,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.




## బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు

**సూర్య జగిత్యాల టౌన్**

ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి సమక్షంలో భారాస నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలు మొదలయ్యాయి. జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ లో సింగిల్‌విండో డైరెక్టర్ శీలం సురేందర్‌తోపాటు పలువురు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్‌అస్ ప్రభుత్వానికి గ్రామీణ ప్రాంతం పై విశ్వాసం లేదన్నారు. ఎన్నికల్లో గెలిచిన ఓడిన ప్రజల మధ్య ఉంటానని అన్నారు. నేను గెలువలేకున్నా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం నా అదృష్టంగా భావిస్తున్నానని, అయితే..నేను ప్రశ్నించే గొంతుకనే కాకుండా, సమస్యలను పరిష్కరించే వాణి కూడా నిలుస్తానని అన్నారు. ఒక్క పంట పోతే వ్యవసా యాన్ని ఇడిసిపెడతామా.. అలాగే ఒక్క ఎలక్షన్ పోతే ఇంకో ఎలక్షన్ వస్తుం దన్నారు..



## చైర్ పర్సన్ రానవేణి సుజాతకు మా మద్దతు

**సూర్య, మెట్ పల్లి**

మెట్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రానవేణి సుజాత –సత్యనారాయణ కు తమ మద్దతూ ఉంటుందని కౌన్సిల్ సభ్యులు తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర రావు అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిలర్ తో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు .ఈ మున్సిపల్ సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆశీస్సులతో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మద్దతుతో ఉన్నామని తద్వారా మున్సిపల్ చైర్మన్ రాణవేణి సుజాత సత్యనారాయణకు కౌన్సిల్ అందరు ఏక పక్షంగా మద్దతు ఇస్తున్నామని తెలిపారు.ఈ సందర్బంగా చైర్ పర్సన్ రానావేని సుజాత సత్య నారాయణ మాట్లాడుతూ పురపాలక సంఘ కౌన్సిల్ మూకుమ్మడిగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ వెంట ఉన్నారని మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సహకారంతో గెలిచి ఇప్పుడున్న ఎమ్మెల్యే గారి సహకారంతో పట్టణంలోని అన్ని వార్డులు అభివృద్ధి చేసుకుంటామని అన్నారు. బిఆరెస్ పార్టీపై గెలిచి బయటకు వెళ్లిన వారు ఎవరు ఏమి మాట్లాడినా ప్రజలు నమ్మవద్దని అన్నారు. అనంతరం కౌన్సిలర్ లు మాట్లాడుతూ మేము ఎమ్మెల్యే వెంటే ఉన్నామని అపోహలు ప్రజలు నమ్మవద్దని మున్సిపల్ చైర్మన్ రానావేణి సుజాత సత్యనారాయణకు, వైస్ చైర్మన్ బోయిన్ పల్లి చంద్రశేఖర రావుకు మద్దతుగా ఉన్నామని ప్రజలు ఎటువంటి అపోలకు నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానావేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు కౌన్సిలర్ లు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బిఆరెస్ హయాంలోనే సర్పంచ్ లకు ప్రత్యేక నిధులు

**సూర్య, మెట్ పల్లి**



బిఆరెస్ హయాంలోనే కేసీఆర్ సర్పంచ్ లకు ప్రత్యేక నిధులు కేటాయించారని బిఆరెస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్.బి ఫంక్షన్ హాల్లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పాల్గొనగా కోరుట్ల నియోజకవర్గ సర్పంచుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది.పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో అత్యధిక నిధులు సర్పంచ్ లకు కేటాయించిందని, అది తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి కారణమని అన్నారు.కెసిఆర్ పల్లెలపై ప్రత్యేక దృష్టి నిలిపి గౌరవ వేతనాలతో సహా గౌరవాన్ని ఇచ్చిందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సర్పంచ్ లకు గౌరవం ఇచ్చిందని ప్రతి గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిధులు అత్యధికంగా కేటాయించిందని అన్నారు. అరవై ఏళ్ల పరిపాలనలో లేని అభివృద్ధి తొమ్మిదిన్నర సంవత్సరంలో జరిగిందని అన్నారు. ఇప్పుడు ట్రాక్టర్లు లేని గ్రామపంచాయతీ లేదని తెలిపారు.అధికారం ఉన్న లేకున్నా గాని నేను నియోజకవర్గం అభివృద్ధి కొరకు పాటుపడతానని,ఇన్ని రోజులు నా గెలుపుకు సహకరించిన మీ అందరికీనా తరుపున కృతజ్ఞతలని అన్నారు.మరోసారి మీ గెలుపుకు నేను ముందుండి నడిపిస్తాను,మీ సహకారం ఎల్లవేళలా కావాలని నా సహకారం మీకు ఎప్పుడూ ఉంటుందని అన్నారు . అనంతరం సర్పంచులను ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేయాలంటూ మంత్రికి

## వినతి పత్రం సమర్పించిన జువ్వాడి

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం అలాగే అప్పటి దేవదాయ శాఖ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు హయాంలో నిర్మితమైనటువంటిటి టి డి కళ్యాణమండపం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలంటూ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు బుధవారం వినతిపత్రం అందజేశారు. జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి దర్శనర్థం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబుతో కలిసి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రాగ ఈ వినతి పత్రం అందజేసి త్వరలో నిధులు విడుదల చేయాలని కోరినట్లు జువ్వాడి నరసింగారావు తెలిపారు. నరసింగరావు వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు ఎం ఏ నయిం ,కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ ,సదుల వెంకటస్వామి, వసిద్, శ్రీరాములు అమరేందర్ , నేమూరి భూమయ్య ,సంతోష్ రావు, అయిండ్ల గణేష్, విరవత్రిని దశరథం ,తునికి సాయి తదితరులు ఉన్నారు.

## జిల్లా రవాణా హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ సంఘ అధ్యక్షు రాలి గా కళ్యాణి

**సూర్య -కోరుట్ల**



తెలంగాణ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్మెంట్ హెడ్ కానిస్టేబుల్స్ %ు% కానిస్టేబుల్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం ఈనెల 21న నాగోల్ హైదరాబాద్‌లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ డ్రైవింగ్ ట్రాక్‌లో నిర్వహించారు.బాసర జోన్ %××%లో 3 సంవత్సరాల కాలానికి 2024-27 లేదా తదుపరి ఎన్నికలు నిర్వహించే వరకు తెలంగాణ రవాణా శాఖ హెడ్ కానిస్టేబుల్స్ %ు% కానిస్టేబుల్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా జగిత్యాల రవాణా శాఖ కార్యాలయంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కే. కళ్యాణి శ్రీ ఏకాగ్రీవంగా ఎన్నికైనారు.జనరల్ సెక్రటరీగా బాపన్న,కోశాధికారి కె.ప్రేమకుమార్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి డి.ప్రదీప్ రామకృష్ణ తెలిపారు.బుధవారం జగిత్యాల జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో అధ్యక్షురాలిగా ఎన్నికైన కళ్యాణి శ్రీ నీ జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి వంశీధర్ ,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంజిత్ అధికారులు అభినందించారు.

## మెరుగైన ఫలితాలు సాధించాలి

**- ప్రాంతీయ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ రెడ్డి**

**సూర్య జగిత్యాల**



రానున్న పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు అందరూ 100 శాతం ఉతీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ,ప్రణాళిక బద్దంగా విద్యార్థులను చదివించాలని వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కే.సత్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన జగిత్యాల జిల్లా విద్యాధికారి కార్యాలయాన్ని, జగిత్యాల అర్బన్ మండలంలోని ధరూర్ క్యాంప్ ఉన్నత పాఠశాల ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం సాయంత్రం తరగతులకు పిల్లలందరూ హాజరయ్యేలా చూడాలని సూచించారు. పాఠశాలలోని అన్ని తరగతుల మార్క్స్ రిజిస్టర్ లను, విషయాల వారీగా నిర్వహించిన వారంత పరీక్షల ఆన్సర్ పేపర్ లను పరిశీలించారు.తర్వాత పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి రోజూ విధిగా పాఠశాలకు రావాలని , ఎప్పటికప్పుడు వచ్చిన సందేహాలను నివృత్తి చేసుకొని ఉత్తమమైన జి పి ఎ ను సాధించాలని సూచించారు. జిల్లా సెక్టరియల్ అధికారి కొక్కుల రాజేశ్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మి నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం

**సూర్య జగిత్యాల**



ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం అంటూ ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో బుధవారం బాలికలతో ప్రతిజ్ఞ నిర్వహించారు. భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా బుధవారం జగిత్యాల అర్బన్ అంగన్వాడి టీచర్లు బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపిల్లలకు సంపూర్ణ సాధికారతను ఇవ్వాలని,వారికి సమాన అధికారాలు, సమాన అవకాశాలు ఇచ్చినప్పుడే సమాజంలో సగమైన మహిళలు అన్ని రంగాలలో ముందుంటారని తెలిపారు. ఆడపిల్లల పట్ల ఎలాంటి విచక్షణ చూపించకుండా వారిని చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దయావతి, యతీశ్వరి, నీలవేణి, రజని, అంజమ్మ, కళావతి, మమత తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం తుంగురు గ్రామ బి అర్ ఎస్ నాయకులు చక్కపల్లి సత్యం తండ్రి చక్కపల్లి చంద్రయ్య గుండె పోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ బుధవారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట కే డి సి సి జిల్లా మెంబర్ రాంచందర్ రావు,సీనియర్ నాయకులు కొలుముల రమణ,మండల పార్టీ అధ్యక్షులు నారపాక రమేష్,ఉప అధ్యక్షులు శ్రీనివాస్ రావు,గ్రామ నాయకులు ఆడేపు రవి, జలపతి, బుచ్చన్న, గంగన్న, తిరుపతి,సృజన్,మొగిలి,తదితరులు ఉన్నారు.

## మంత్రిని కలిసిన మెట్ పల్లి కాంగ్రెస్ నాయకులు

**సూర్య, మెట్ పల్లి**



ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును బుధవారం మెట్ పల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ధర్మపురి పర్యటనలో ఉన్న మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బెజ్జరపు శ్రీనివాస్, మెట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇల్లెందుల రాజు, జబ్బర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జగిత్యాలకు రానున్న ఎమ్మెల్సీ కవిత

**సూర్య జగిత్యాల**

నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గురువారం జగిత్యాలకు రానున్నారు. జగిత్యాల జైలులో ఉన్న హబ్సిపూర్ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డిని ఉదయం 11 గంటలకు జిల్లా జైలులో పరామర్శించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో సాయిబాబా దేవాలయంలో జరుగుతున్న మహా కుంభాభిషేకంలో పాల్గొంటారు.

# ప్రతి కుటుంబానికి ఇన్సూరెన్స్ ఆర్థిక భద్రతను కల్పిస్తుంది

## - బాధిత కుటుంబాలకు శ్రీరామ్ చెక్కులు అందజేసిన ఏజీఎం సురేష్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రతి కుటుంబానికి లైఫ్ ఇన్సూరెన్స్ ఆర్థిక భద్రత కల్పిస్తుందని, సంపాదించే వ్యక్తి ఏ కారణం చేతనైనా చనిపోతే కుటుంబానికి అండగా ఉంటుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఏజీఎం అట్ల సురేష్ అన్నారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారం గ్రామానికి చెందిన కొట్టె అజయ్ గత మూడు సంవత్సరాల క్రితం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లో రూ 30 వేల పాలసీ తీసుకున్నారు. కొద్ది నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కాగా అజయ్ భార్య నామిని అయినా కొట్టే శిరీష కు రూ 7 లక్షల 36 వేల శ్రీరామ్ చెక్కును ఏజీఎం అట్ల సురేష్ అందజేశారు. అదే కాకుండా నామిని కొట్టె శిరీష కు 12 సంవత్సరాలుగా ప్రతి నెలకు రూ 3 వేల చొప్పున పింఛన్ వస్తుందని ఆయన తెలిపారు. అదే కాకుండా కనుకుల గ్రామానికి చెందిన సురువు శ్రీలత గత మూడు సంవత్సరాల క్రితం శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ లో రూ 12 వేల శ్రీ లైఫ్ పాలసీ తీసుకుంది. గత కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా ఆమె కుమార్తె అయిన నామిని గౌతమి కి ఒక లక్ష 76 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఏజిఎం అట్ల సురేష్ మాట్లాడుతూ సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా చనిపోతే ఆ కుటుంబం వీదిన పడకుండా ఆర్థికంగా కాపాడుతుందన్నారు. ప్రతి కుటుంబం ఆర్థిక భద్రత లో భాగంగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉంటే కట్టిన పాలసీకి వడ్డీ, బోనస్ తో కలిపి డబ్బులు వస్తాయని వెల్లడించారు. ఇన్సూరెన్స్ అనేది మంచి పథకం అని అందరూ సంపాదించే దాంట్లో ఎంతో కొంత దాచుకోవాలన్నారు. తాము నడిపే వాహనాలకు ఇన్సూరెన్స్ చేసుకునే వారు, తనకు ఇన్సూరెన్స్ చేయించుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. జీవితంలో ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థం కాదని ఆరోగ్యం ఉన్నవారికి కూడా ప్రమాదాలు పొంచి ఉంటాయని, ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ పై అవగాహన పెంచుకొని ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు.అది భవిష్యత్ తరాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ లు గుర్రం శివ, గుండెల్లి అనిల్, పిట్టల శివకుమార్, నూనె ప్రశాంత్, డెవలప్మెంట్ ఆఫీసర్స్ వడ్లకొండ వివేక్, కర్రె కుమారస్వామి, గుజ్జు బుచ్చారావు, బాలే శివప్రసాద్, ఓజ్జ శ్రీనివాస్,అమ్ముల రమేష్, దూరం సతీష్, గరిగంటి సుమలత. సేల్స్ ఆఫీసర్స్ గాండ్ల శంకరయ్య, జనగామ శ్యామ్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.








## నూతన కమిటీ నియామకం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని సబ్బితం గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన సొసైటీ సంఘానికి అధ్యక్షులుగా సిద్ద రాజయ్య , ఉపాధ్యక్షులుగా చుంచు చంద్రమౌళి , కోశాధికారి ఆకుల సతీష్ , డైరెక్టర్లుగా తాళ్ల సతీష్, చుంచు పెద్దులు, కలవేన శ్రీనివాస్, బర్ల సదానందం, పోల్దశరి అంజయ్య, బూతగడ్డ రాజమౌళి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ కుల బాంధవులు అందరు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ బాలికల దినోత్సవం

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్భా గాంధీ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా ఆడపిల్లలపై ఉండే వివక్షతను, హింసలను, బాల్య వివాహాలను, కష్ట నష్టాలను, బాలికల హక్కులను, సవాళ్లను, ధైర్యాగా, ధృడంగా ఎదుర్కోవడం వంటి అంశాలతో పాటుగా రేపటి భవిష్యత్తును మార్చే దిశగా నాటకాలను ప్రదర్శించారు. ఉపాధ్యాయినిలు వారి వారి స్వ అనుభవాలను జోడించి జాతీయ బాలికా దినోత్సవ ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్భా గాంధీ ప్రత్యేక అధికారి కమల, రాధిక, శ్రీలత ఇతర సిబ్బంది విద్యార్థినీలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి.

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి హేమంత్ కుమార్.**

**సూర్య పెద్దపల్లి**



విద్యార్థులు చదువుల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి. హేమంత్ కుమార్ పిలుపునిచ్చారు. జాతీయ బాలిక దినోత్సవంను పురస్కరించుకొని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా బాలికల హక్కులపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వల్ల తలెత్తే ఇబ్బందులను వివరించారు. బాలికలు, మహిళలు ధైర్యంగా ముందుకు నడవాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎం. అర్జున్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు నుచ్చు శ్రీనివాస్, పంగ శంకర్, ప్రిన్సిపాల్ సంకీర్తన, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ లీగల్ అడ్వైజర్ రజిత, కోఆర్డినేటర్ ఉమాదేవి, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**- కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై టి శ్రీనివాస్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఆటో డ్రైవర్లు ఇతర వాహనాలు నడిపే వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై టి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై టి శ్రీనివాస్ మాట్లాడుతూ వాహనదారులు రోడ్డుపై వెళ్లేటప్పుడు తప్పనిసరి వాహన పత్రాలు, లైసెన్సు వెంబడి ఉంచుకోవాలని, మద్యం తాగి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన సందర్భంలో ప్రమాదాలకు గురై న వారి కుటుంబాలు రోడ్డున పడ్డ సందర్భాలు ఎన్నో చూస్తున్నామన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి వాహనదారులు వారి కుటుంబాలు ఎల్లప్పుడు సుఖశాంతులతో ఉండే విధంగా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఏఎస్ఐ నీలిమ, కానిస్టేబుల్ లక్ష్మీ రాజం, రజని, వాహనదారులు పాల్గొన్నారు.

## టీసీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీను, మధు

**సూర్య సెంటినరీ కాలనీ**





తెలంగాణ వినియోగదారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా రంగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బొల్లం మధుబాబు నియమితులయ్యారు. బుధవారం హైదరాబాద్ రామ్ కోఠిలోని బీసీ సాధికారత కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అంబు రాథోడ్ నియామక ఉత్తర్వులు అందజేశారు. కాగా తమ నియామకానికి సహకరించిన వినియోగదారుల ఫోరం నేషనల్ కన్వీనర్ సింపుల్ రాథోడ్, రాష్ట్ర అధ్యక్షులు అంబు రాథోడ్, కార్యదర్శి వేణుగోపాల్ లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు వాటర్ బాటిళ్లు పంపిణీ

**సూర్య పెద్దపల్లి**



పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దూడం కనకయ్య, వైద దశరథం, గండు వెంకటేశం, కొట్టే లక్ష్మయ్య, ఊట్ల అశోక్ కుమార్, చింతపండు కొమరయ్య విరాళాలతో బుధవారం విద్యార్థులకు వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. అయ్యప్ప గుడి సమీపంలో ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహంలో విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అన్నడి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు కొమ్ము జగన్, ప్రధాన కార్యదర్శి సంపెల్లి వెంకటేశ్వరరావు, ట్రెజరర్ సంది సంపత్ రెడ్డి, వాకర్స్ పాల్గొన్నారు.

## జేఎన్టీయూ అధ్యాపకుడికి డాక్టరేట్

**సూర్య సెంటినరీ కాలనీ**



జె ఎన్ టి యు లో కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న పుప్పాల తిరుపతి వరంగల్ లోని కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. ప్రొఫెసర్ పోలాల నిరంజన్ రెడ్డి పర్యవేక్షణలో 'ఏ నావెల్ క్లౌడ్ సర్వీస్ మోడల్ ఫర్ ఐఓటీ సపోర్టెడ్ బిగ్ అగ్రికల్చర్ డేటా అనలిటిక్స్ ' అనే అంశంపై పరిశోధన చేసి సమర్పించిన గ్రంథానికి గాను తిరుపతి డాక్టరేట్ డిగ్రీ ని పొందారు. ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి , అధ్యాపక బృందం తిరుపతి ని అభినందించారు.

# కర్పూర ఠాగూర్ కు భారతరత్న అవార్డు

## - కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన శివరామకృష్ణ, ప్రేమ్ సాగర్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

జన నాయక్ కర్పూర ఠాగూర్ కు భారత రత్న అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి కాల్వ శ్రీరాంపూర్ మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సొన్నాయి టెంకం శివరామకృష్ణ, సొన్నాయి టెంకం ప్రేమ్ సాగర్ లు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం వారు సూర్య దినపత్రికతో మాట్లాడుతూ జన నాయక్ కర్పూర ఠాగూర్ గొప్ప బహుముఖ ప్రజ్ఞ శాలి అని, ఆయన బీహార్ రాష్ట్రానికి బ్రాహ్మణేతర మొట్టమొదటి ముఖ్యమంత్రిగా పనిచేసిన గొప్ప నాయకుడు అన్నారు. నిజాయితీకి మారుపేరుగా, బాబాసాహెబ్ అంబేద్కర్ లాగా కుల నిర్మూలం జరగాలని ఆధిపత్యం లేని సమాజాన్ని నిర్మించాలని రామ్ మనోహర్ బోయ ప్రభావంతో ఠాగూర్ బీహార్ రాష్ట్రం తో పాటు దేశమంతటా అనేక ఆదర్శప్రాయమైన విధానాలను అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. తన జీవితాన్ని ప్రజల శ్రేయస్ కోసమే త్యాగం చేశారని, దేశ రాజకీయాల పైన ప్రజల జీవితాల పైన మరిచిపోలేని ప్రభావం చూపారని అందుకే ప్రజలు ఆయనను జన నాయక్ అని పిలుస్తారన్నారు. సామాజిక విప్లవం, మహిళా హక్కుల కోసం, బీసీల, ఎంబీసీల అభివృద్ధి కోసం, కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసిన మహాయోధుడని పేర్కొన్నారు. కర్పూర ఠాగూర్ బీహార్ రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఒక్కసారి ఉప ముఖ్యమంత్రిగా ప్రతిపక్ష నాయకుడిగా పనిచేశారన్నారు. 1978లో బీసీ





రిజర్వేషన్లను ఉద్యోగ నియామకాలు ప్రవేశపెట్టి రాష్ట్రంలోని ప్రజల జీవితాలను మార్చే విధంగా గొప్ప సాహసం చేసిన వ్యక్తి అని కొనియాడారు. బీసీ రిజర్వేషన్ మహిళా రిజర్వేషన్ భారత దేశంలోనే మొట్టమొదట ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి ఠాగూర్ అని అదే కాకుండా మద్యపానము రద్దు కులాలకు ఫీజు రద్దు తదితర అనేక విప్లవవాత్మకమైన విధానాలు అమలు చేసి అభివృద్ధి సమర్థవంతమైన పరిపాలన అందించిన గొప్ప నాయకుడు కర్పూర ఠాగూర్ అని అతనికి భారతరత్న అవార్డు ప్రకటించడం పట్ల దేశంలోని ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

# జగిత్యాలలో మంత్రి శ్రీధర్ బాబుకు ఘన స్వాగతం

## - కలెక్టరేట్ లో అధికారులతో సమావేశంలో పాల్గొన్న మంత్రి

సూర్య జగిత్యాల



రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు బుధవారం జగిత్యాలలో కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. జగిత్యాలలోని అన్నపూర్ణ చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చేరుకుని మంత్రి, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ లకు స్వాగతం పలికి అక్కడి నుండి పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ మీదుగా కార్యకర్తల బైక్ ర్యాలీ తో కలెక్టరేట్ చేరుకున్నారు. కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ భాషా, అదనపు కలెక్టర్లు లత, దివాకర, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో జిల్లా అభివృద్ధి పై మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల కోరుట్ల,చొప్పదండి ఎమ్మెల్యే లు సంజయ్ కుమార్, సంజయ్ కుమార్, మేడిపల్లి సత్యంలు సమావేశం నిర్వహించారు. అనంతరం పొన్నాల గార్డెన్లో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. మంత్రి శ్రీధర్ బాబును కాంగ్రెస్ శ్రేణులు గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో జగిత్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్, జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్లు తాటిపర్తి విజయలక్ష్మి, గిరి నాగభూషణం, నాయకులు దేవేందర్ రెడ్డి, బండ శంకర్, గాజంగి నందయ్య, గాజుల రాజేందర్, బతికేపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చెర్ల పద్మ, గుండా మధు, రఘువీరగౌడ్,మన్సూర్ , నేహల్,రమేష్ రావు, హరికృష్ణ, పుప్పాల అశోక్, ఆనందరెడ్డి,మ్యానపురి మహేష్, దారం ఆదిరెడ్డి, పరిక్షిత్ రెడ్డి, కమాటల శ్రీనివాస్, రవీందర్ రావు,ఎన్నం మధుకర్ రెడ్డి, గుంటి జగదీశ్వర్, చిట్ల అంజన్న, కొండ్ర జగన్, రామచంద్ర రెడ్డి, జితేందర్,నరేష్, బింగి సుమ, పిప్పరి అనిత, అల్లాల సరిత, చిట్ల లత, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను రెండు వారాల్లో పూర్తిచేయండి

## -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ

సూర్య-గోదావరిఖని:



మన ఊరు-మన బడి మొదటి దశలో ఎంపికైన పాఠశాలల్లో చేపట్టాల్సిన పెండింగ్ పనులను రెండు వారాల్లో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ రామగుండంలో మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో రామగుండం, పాలకుర్తి, అంతర్గం మండలాల్లో మన ఊరు-మనబడి కింద ఎంపికైన పాఠశాలల్లో పనుల పురోగతిపై సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయు లు, వర్కింగ్ ఏజెన్సీలు, సంబంధిత శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ఊరు మనబడి కార్యక్రమం మొదటి దశలో ఎంపికైన పాఠశాలల్లో పనులు చివరి దశకు చేరుకున్నాయని, పెండింగ్ ఉన్న చిన్న, చిన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రామగుండం నియోజకవర్గం లోని స్కూల్స్, కళాశాలల ప్రిన్సిపల్స్ తో సమావేశమై ప్రతి కాలేజీలోనూ, స్కూళ్లలోనూ ఈ ఎల్ సి క్లబ్బులను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఓటు వినియోగంపై అవగాహన కల్పించాలని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మేయర్, డిప్యూటీ మేయర్ పై అవిశ్వాసం నేపథ్యంలో...

## -సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్న ఓ సర్క్యులర్

## -ఆ సర్క్యులర్ లో ఉన్నది నిజమేనా.!?



సూర్య-గోదావరిఖని:

రామగుండం నగర మేయర్, డిప్యూటీ మేయర్ పై అవిశ్వాసం పెట్టేందుకు బీఆర్ఎస్ పార్టీకి చెందిన 28 మంది కార్పొరేటర్లతో పాటు మరి కొంతమంది కార్పొరేటర్లు సిద్ధపడుతున్న సమయంలో ఓ సర్కులర్ ఇప్పుడు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతోంది. ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్ పేరుతో విడుదలైన అట్టి సర్క్యులర్ లోని ఆరవ పేజీ బుధవారం రామగుండం నగరంలో హాట్ టాపిక్ గా మారింది. అయితే ఈ సర్క్యులర్ ఎప్పుడు వచ్చింది, ఏ సందర్భంలో తీసుకోవచ్చారు అనే దానిపై అధికారుల వద్ద క్లారిటీ లేదు. ఇందులో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగడానికి ముందు మున్సిపల్ కార్పొరేషన్ లో ఎన్నుకోబడిన సభ్యుని కార్యాలయంలోని ప్రతి సాధారణ ఖాళీని భర్తీ చేసిన తర్వాతనే ఎన్నిక జరగాలని ఆ సర్క్యులర్ స్పష్టంగా పేర్కొన్నారు. అయితే ఈ సర్క్యులర్ ను పరిగణలోకి తీసుకుంటే 23 వ డివిజన్ కార్పొరేటర్ దాసరి సావిత్రి 2021 లో అనారోగ్యంతో మృతి చెందారు. అనంతరం 23వ డివిజన్ కు సంబంధించిన ఎన్నిక ప్రక్రియను పలు రాజకీయ కారణాల తో పక్కన పడేశారు. అయితే ఇప్పుడు మేయర్, డిప్యూటీ మేయర్ పై అవిశ్వాసం నేపథ్యంలో తిరిగి వారి ఎన్నిక జరగాలంటే 50 మంది కార్పొరేటర్లకు సంబంధించిన ఎన్నిక ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంది. కానీ 23వ డివిజన్ కు సంబంధించిన సభ్యుని ఖాళీ ఉండడంతో, ఆ ఖాళీ భర్తీ చేశాకే అవిశ్వాసానికి సంబంధించిన మీటింగ్ కలెక్టర్ నిర్వహించాల్సి ఉంటుంది. ఈ సర్క్యులర్ ను పరిగణలోకి తీసుకుంటే ఖాళీగా ఉన్న 23 వ డివిజన్ సభ్యుని ఎన్నిక తర్వాతే మేయర్, డిప్యూటీ మేయర్ ను తిరిగి ఎన్నుకునే అవకాశం ఉంటుంది. ఇందుకోసం మూడు నెలల సమయం పడుతుంది. దీనికి తోడు ఏప్రిల్ లో ఎంపీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మరో మూడు నెలలు అంటే ఆరు నెలల సమయం వృధాగా పోయే అవకాశం ఉంది. ఏడాది కాలానికి జరగబోయే ఈ తంతుకు ఆరు నెలల కాలం వృధాగా పోతుండగా ఇక మిగతా ఆరు నెలల కాలానికి అవిశ్వాసం అవసరమా అనే ఆలోచనలు పలువురు కార్పొరేటర్లు ఉన్నట్టు తెలుస్తోంది.

# కరీంనగర్ పట్టణ సబ్ డివిజన్ స్థాయి నేర సమీక్ష సమావేశం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ లోని టౌన్ ఏసీపీ సబ్ డివిజన్ స్థాయి నేరసమీక్ష సమావేశాన్ని బుధవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, టౌన్ ఏసీపీ కార్యాలయంనందు నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ టౌన్ సబ్ డివిజన్ పరిధిలో పోలీసు స్టేషన్ల వారీగా పెండింగులో ఉన్న కేసుల వివరాలు, వాటి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వాటిల్లో పెండింగ్ లకు గల కారణాలు తెలుసుకుని త్వరితగతిన వాటిని దర్యాప్తు జరిపి ముగించాలన్నారు. పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ ఓ లు పిటిషన్ మేనేజ్మెంట్ సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి కేసులైనా నెలల తరబడి పెండింగ్ లో ఉంచకూడదన్నారు. వీలైనంత త్వరగా సాక్షాదారాలను సేకరించి సంబంధిత కేసులను పూర్తి చేయాలనీ సూచించారు. నిత్యం నమోదయ్యే క్రిమినల్ కేసులతోపాటు, ఆర్థిక నేరాలు, భూతగాధాలు, అక్రమంగా భూ ఆక్రమణ, రౌడీషీటర్స్ పై నిఘా, పెండింగ్ వారెంట్ ల అమలు , మొదలగు అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసిపిలు నరేందర్ (టౌన్ డివిజన్) , విజయ్ కుమార్ (సీసీఆర్బి), ఇన్స్పెక్టర్లు సరిలాల్ (వన్ టౌన్), వెంకటేష్ (టూ టౌన్), శ్రీనివాస్ (త్రీ టౌన్), శ్రీలత (మహిళ పోలీస్ స్టేషన్) ఇతర సబ్ ఇన్స్పెక్టర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న వ్యక్తి పట్టివేత

సూర్య పెద్దపల్లి



పట్టణంలోని అమర్ నగర్ లోని వెల్డింగ్ షాప్ లో పనిచేసే వ్యక్తి గంజాయి చాక్లెట్స్ అమ్ముతున్నాడనే సమాచారం మేరకు పెద్దపల్లి ఎస్ఐ మల్లేష్, టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. అమర్ నగర్ లో అనుమానస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని తనిఖీ చేయగా గంజాయి చాక్లెట్లు లభించాయి. అతడిని విచారించిన పోలీసులు ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన అర్సలన్ అన్సారీ అని గుర్తించారు. చెడు అలవాట్లకు, గంజాయికి బానిసై గంజాయి చాక్లేట్స్ తాను తినడం కోసం, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురుదేశ్యంతో ఉత్తర్ ప్రదేశ్ లో గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంజాయి చాక్లెట్స్ కొనుగోలు చేసి పెద్దపల్లి ప్రాంతంలో విద్యార్థులు, యువతకు ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుని అతని వద్ద లభించిన 51 గంజాయి చాక్లెట్స్ స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ కోసం పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. తదుపరి విచారణ కోసం తెలంగాణ ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో కు వివరించామని పోలీసులు తెలిపారు.

# గుడిసె వాసులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

## - ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కోతి రాంపూర్ లోని ముకుంద లాల్ మిశ్రా భవన్ లో ఐద్వా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఐద్వా రాష్ట్రప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ జగిత్యాలలో ఐదు నెలలుగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరుపేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని, ఈ భూమి గతంలో ఎవరికి కేటాయించినది కాదని అన్నారు. ఈభూమి నిరుపయోగంగా ఉందని, అలాంటి స్థలంలో పేదలను సమీకరించి గుడిసెలు వేస్తే తప్పేంటని ప్రశ్నించారు.గత పాలకులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని మోసం చేయడం మూలంగానే కాంగ్రెస్ ను గెలిపించాలని అలాంటి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పోలీసులు పేదలు నిర్మించుకున్న గుడిసెలను కూల్చివేయడం, అమాయకులైన పేదల పైన అక్రమంగా కేసులు పెట్టి జైల్లో వేయడాన్ని తీవ్రంగా



ఖండిస్తున్నామన్నారు. జగిత్యాల పోలీసులు అత్యుత్సాహంతో పేదలు ఆక్రమించుకున్న భూములపై దౌర్జన్యంగా వ్యవహరించారని, 307 లాంటి అక్రమ కేసులు బనాయించారని, అరెస్టు చేసిన 9 మందిని తక్షణమే విడుదల చేయాలని, లేని పక్షంలో ప్రజాసంఘాలను ఐక్యం చేసి పేదలకు భూమి దక్కేంతవరకు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఆక్రమిం చుకున్న భూములను పేదలకు పంపిణీ చేయాలని, అరెస్టు చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని అన్నారు. ఐద్వా రాష్ట్ర బృందం జైలు వద్దకు వెళ్లి అరెస్టు అయిన వారిని పరామర్శించారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.అరుణ జ్యోతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు పెట్టిన అక్రమ కేసులను బేషరతుగా ఎత్తివేసి పేదలకు 200 గజాల ఇంటి స్థలం కేటాయించి ఇల్లు నిర్మించుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం పది లక్షల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలపై అక్రమ కేసులు ఎత్తివేసే వరకు ఉద్యమిస్తామని, పేదప్రజలు, ప్రజా సంఘాలు సంఘటితమై ఐక్య పోరాటాలు చేయాలని, పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూ పోరాటాలు కొనసాగు తున్నాయని ప్రభుత్వం చొరవ తీసుకొని పేద ప్రజల డిమాండ్లు పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె. ఆశాలత, ఐద్వా జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి, జగిత్యాల జిల్లా కార్యదర్శి వెలిగొండ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జార్జ్ విద్యార్థినికి జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ లో మొదటి స్థానం

సూర్య,కరీంనగర్ రూరల్



సోమవారం కరీంనగర్ లోని సైన్స్ మ్యూజియంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ సెమినార్లో సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ విద్యార్థిని బి.చాతుర్య(8వ తరగతి) పాల్గొని మిల్లెట్స్ ఫర్ హెల్త్ అండ్ సస్టైనబల్ అనే టాపిక్ పైన సెమినార్ ఇవ్వగా ఇందుల తను మొదటి స్థానం కైవసం చేసుకుందని పాఠశాల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినిని చాతుర్యను, ఇన్చార్జ్ టీచర్ మమత లను చైర్మన్ అభినందించారు, ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సైబర్ ఫిర్యాదులపై తక్షణమే స్పందించండి

## -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

## -సైబర్ నేరానికి గురైతే చేయవలసిన ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 పై ప్రజల్లో అవగాహన కల్పించండి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సైబర్ నేరాలపై వచ్చే పిర్యాదులపై తక్షణమే స్పందించి కేసులు నమోదు చేయాలని ,సైబర్ నేరాలపై, సైబర్ నేరానికి గురైతే చేయవలసిన ట్రోల్ ఫ్రీ నెంబర్ పై ప్రజల్లో అవగాహన కల్పించాలి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సైబర్ వారియర్స్‌కు సూచించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సైబర్ వారియర్స్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సైబర్ వారియర్స్‌ను పోలీస్ స్టేషన్లలో సైబర్ నేరాలపై వచ్చిన ఫిర్యాదులపై తీసుకుంటున్న చర్యలతోపాటు, సైబర్ కేసుల్లో నిందితులను పట్టుకోవడంలో తీసుకుంటున్న చర్యలపై జిల్లా సైబర్ క్రైమ్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం టెక్నాలజీ వినియోగం పెరుగుతున్న కొద్దీ అదే స్థాయిలో సైబర్ నేరగాళ్ళ కొత్త మార్గాల్లో సైబర్ నేరాలకు పాల్పడుతూ ప్రజల సోమ్మును దోచేస్తు న్నారన్నారు. ఈ నేరాలను నియంత్రి ంచాలంటే ముందుగా సైబర్ నేరాలు జరిగే



తీరుతెన్నులపై ప్రజలకు అవగాహన కల్పించాల్సి వుంటుందని. అలాగే సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసపోయిన బాధితులు తక్షణమే టోల్ ఫ్రీ నంబర్ 1930కి సమాచారం అందించే విధంగా ప్రజలకు ఈ ఉచిత టోల్‌నంబర్ పై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా సైబర్ వారియర్స్‌కి సైబర్ నేరాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగివుండటం అవసరమని ఎస్పీ తెలియజేసారు. సైబర్ నేరగాళ్ళ చేతుల్లో ఆర్థికంగా మోసపోయిన బాధితులు స్టేషన్లో ఫిర్యాదు అందజేసే ముందుగా నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్(%చీజ=్రా%) ద్వారా జరిగిన మోసానికి సంబంధించి పూర్తి వివరాలను తెలుపుతూ ఫిర్యాదు చేసే విధానంతో పాటు, పోలీస్ పరంగా బాధితులకు అందించే సహకారం, ఏవిధమైన చట్టాలు, సెక్షన్లను అనుసరించి అధికారులు కేసులు నమోదుచేయాల్సి వుంటుందో వివరించారు. బాధితులు నష్టపోయిన డబ్బు తిరిగి బాధితులకు వచ్చేందుకు పోలీస్ అధికారులు జరపాల్సిన ఉత్తర ప్రత్యుత్తరాలకు సంబంధించి అంశాలతో పాటు వాట్సప్, ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ట్విట్టర్ లాంటి సామాజిక మాధ్యమాల వేదికగా సైబర్ మోసాలకు సంబంధించి నమోదయిన కేసుల్లో సైబర్ నేరగాళ్ళను గుర్తించడంతో పాటు బాధితులకు న్యాయం చేయడంలో స్టేషన్ పరిధిలోని ముందుగా తీసుకోవాల్సి చర్యలపై సైబర్ క్రైం సిబ్బందికి జిల్లా సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఎస్.ఐ జునైద్ ,సిబ్బంది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సైబర్ వారియర్స్ కు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సైబర్ క్రైమ్ సి.ఐ శ్రీధర్, ఎస్.ఐ జునైద్, సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.




## అనీమియా ముక్త్ భారత్ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య తంగళ్లపల్లి**



బద్దెనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, వైద్య శాఖ అధికారులతో కలిసి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన అనీమియా ముక్త్ భారత్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఎం హెచ్ఓ సుమన్ మోహన్ రావు, ఐ సీ డీ ఎస్, ఆర్ బీ ఎస్ కే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సుల కోసం విద్యార్థుల రాస్తారోకో

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణం పాత బస్టాండ్ లో భారత రాష్ట సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ అధ్వర్యంలో విద్యార్థులతో కలిసి రాస్తారో కో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బస్సులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని,గంటల కొద్దీ ఎదురు చూడటం వలన విద్యార్థులు క్లాస్ లకు హాజరు కాలేకపోతు న్నారని,విద్యార్థుల పరీక్షల సమయాలను దృష్టిలో పెట్టుకొని అదనంగా బస్సులు వేయాలని పలుమా ర్లు ఆర్టీసీ డిపో అధికారులను కోరడం జరిగిందని, ఇప్పటికైనా అధికారులు విద్యార్థుల బంగారు భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని అదనంగా బస్సులు వేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ అధికారులు స్పందించి సరియైన సమయంలో బస్సులను నడిపిస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకోను విరమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నవీన్,నరేష్, జగన్,తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.



## పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ద చూపాలి

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం తనిఖీ చేసి, పిల్లల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. వారికి అందిస్తున్న పోషకాహారం పై అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో సరుకుల ఉన్నాయా అని ఆరా తీశారు. వాటి సరఫరా పై డీ డబ్ల్యుఓ లక్ష్మీ రాజంను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాల్లోని పిల్లల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు,సిబ్బందికి కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. పిల్లల ఆరోగ్య%శ్% వివరాలు, వారితో రోజూ చేయించే కార్యక్రమాల వివరాలను పరిశీలించారు. అనంతరం పిల్లలకు కూరగాయలు, పండ్ల చిత్రాలు చూపించి వాటి పేర్లు చెప్పమని అడిగారు. పలక పై ఏ, బీ, సీ, డీ లు రాసి పిల్లలకు చూపించి ప్రశ్నించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. అంగన్వాడీ కేంద్ర%శ్%లో పిల్లల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే ఇక్కడ అందిస్తున్న సేవల పై అవగాహన కల్పించాలన్నారు. పిల్లల్లో సృజనాత్మకత పెంపొందేలా కార్యక్రమాలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని సౌకర్యాలను పరిశీలించారు. బడి లో సమస్యలపై హెచ్ ఎంను అడిగి తెలుసుకున్నారు.

## జిల్లా స్థాయి అంకురము ప్రదర్శన

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి మండలకేంద్రంలోని స్థానిక ఆదర్శపాఠశాలలో "బిజినెస్ ఇన్నోవేటర్స్ ప్రోగ్రామ్' లో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులు ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ నిమ్మల సుధాకర్ ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో టి.ఎస్.యం.ఎస్ బోయినిపల్లి 2 టీమ్లు, టి.ఎస్.యం.ఎస్ గంగాధర 7 టీమ్లు, కె.జి.బి.వి రామడుగు 4 టీమ్లు, టి.ఎస్.యం. ఎస్ రామడుగు 4 టీమ్ మొత్తం 17 టీమ్ లు ఈ టీమ్ ప్రొడక్ట్ ఎగ్జి చిట్ల ఫీడ్బ్యాకు అంకురము కోఆర్డినేటర్ సందీప్ సేకరించారు. ఈ కార్యక్రమంలో గంగాధర మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గోల్డీ బల్వేర్ కార్, డి. నాగరాజు, ఎండీ, మునీరుద్దీన్, అంకురం ట్రైనీ టీచర్లు , రామక్రిష్ణ, పాల్గొన్నారు. టి. ఆంజనేయులు, ఓంప్రసాద్, ఉమామహేశ్వరి, సమత పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించగలం

### -ట్రాఫిక్ ఎస్.ఐ రాజు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారానే రోడ్లపై ప్రమాదాలను నివారించగలమని సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు అన్నారు.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణంలోని బడ్స్ అండ్ ఫ్లవర్స్ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ తరగతులలో భాగంగా ట్రాఫిక్ రూల్స్,ట్రాఫిక్ సిగ్నల్స్, సైన్ బోర్డ్స్, మోటారు వాహనాల చట్టం, మొదలగు అంశాల మీద ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్.ఐ రాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నియమాల మీద ,ట్రాఫిక్ సిగ్నల్స్ మీద అవగాహన ఉండాలని తద్వారా రోడ్ ప్రమాదాలను నియంత్రించ వచ్చు అనే ఆలోచనలో జిల్లా ఎస్పీ రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ అనే కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులకు వాహనాల చట్టాలపై, ట్రాఫిక్ నియమలపై అవగాహన కల్పించడం జరుగుతున్నారు. విద్యార్థిని విద్యార్థులు హెల్మెట్ వినియెగం, ట్రాఫిక్ నియమాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ పై, తల్లిదండ్రులకు, బంధువులకు స్నేహితులకు,తోటి వారికి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేఫర్ ఇండియన్ రోడ్,ఇండియన్ యూత్ సెక్యూర్ ఆర్గనైజేషన్ అనే ఎన్జీవో ఓర్ఘూ,బడ్స్ అండ్ ఫ్లవర్స్ పాఠశాల సిబ్బంది పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జనవరి 26 న కొత్త చెరువు బండ్ పార్క్ లో సాంస్కృతిక కార్యక్రమాలు

### -కొత్తచెరువును పరిశీలించిన అదన కలెక్టర్ గౌతమి

### - ప్రత్యేక ఆకర్షణ గా చిరు ధాన్యాల ప్రాధాన్యత తెలిపేలా మిల్లెట్ ఫుడ్ స్టాల్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల పట్టణంలోనీ కొత్త చెరువు బండ్ పార్క్ లో ఈ నెల 26 వ తేదీన సాయంత్రం 05.00 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా చేస్తున్న ఈ కార్యక్రమా లలోవిద్యార్థినీ, విద్యార్థులతో దేశభక్తి, జాతీయ సమైక్యత, సౌభ్రాతృత్వం ను పెంపొందించే నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు. అక్కడే పోషకాహార ప్రాముఖ్యత, చిరుధాన్యాల ప్రాధాన్య తను తెలియజేసేలా మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్ ను జిల్లా సంక్షేమ శాఖ ఏర్పాటు చేయనుంది. సాంస్కృతిక ప్రదర్శనల వీక్షణకు ఎలాంటి ఎంట్రీ ఫీజ్ లేదని అందరూ ఆహ్వానితులే అని అధికారులు పేర్కొన్నారు. సాంస్కృతిక ప్రదర్శనలను ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తిలకించాలని కార్యక్రమాన్ని విజవంతం చేయాలని అధికారులు కోరారు జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.



**కొత్తచెరువు బండు పరిశీలించిన అదనపు కలెక్టర్ గౌతమి, మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి**

జనవరి 26 నా జరపనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి కొత్తచెరువు బండ్ ను అదనపు కలెక్టర్ పి. గౌతమి, పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి సందర్శించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ సానిటేషన్ నిర్వాహన లోపాలు జరగకుండా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. వీరి వెంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ , డిఈ ప్రసాద్, టిపిబివో నవీన్, సానిటరీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఇద్దరు



మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది ఉన్నారు. 26 నా జరపనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి కొత్తచెరువు బండ్ ను అదనపు కలెక్టర్ పి. గౌతమి, పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి సందర్శించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ సానిటేషన్ నిర్వాహన లోపాలు జరగకుండా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. వీరి వెంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ , డిఈ ప్రసాద్, టిపిబివో నవీన్, సానిటరీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఇద్దరు మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది ఉన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

## - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - ఆకట్టుకున్న విద్యార్థినుల ప్రదర్శనలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

బాలురతో దీటుగా బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల పట్టణం గీతానగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల అవరణలో బుధవారం జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతి నిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడారు.



బాలికలు, మహిళల అభివృద్ధికి నిధులు, ప్రత్యేక పథకాలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వస్తుందని తెలిపారు. బాలికలు ఉన్నత చదువులు అభ్యసించి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. టీచర్ లు, శాస్త్రవేత్తలు, ఐ ఏఎస్, ఐపీఎస్ లు కావాలని ఆకాంక్షించారు విద్యార్థినులకు టీచర్ లు, కుటుంబ సభ్యులు మద్దతుగా ఉండాలని వివరించారు. గతంలో కేంద్ర ప్రభుత్వం చేసిన రాజ్యాంగ సవరణలతో విద్య, రాజకీయ రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని గుర్తు చేశారు. ఇంట్లో పెద్దలు చెప్పిన సూచనలను పిల్లలు తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు. మహిళలతో ఇంటికి అందం వస్తుందని, వారిని అందరం గౌరవిద్దామని పిలుపు నిచ్చారు. అనంతరం స్కూల్ ఆవరణలోని విద్యార్థులకు చాక్లెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి మాట్లాడారు. విద్యార్థినులు గొప్ప ఆశయంతో చదవాలని పిలుపునిచ్చారు. బాలికలకు హక్కులు, రక్షణలపై టీచర్స్, కుటుంబ సభ్యులు, అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యతోనే మార్పు సాధ్యమని



స్పష్టం చేశారు. చిన్నప్పటి నుంచే మంచి లక్ష్యం తో ముందుకు వెళ్లాలని సూచించారు.

**-విద్యార్థుల ప్రదర్శన.**

బాలికల దినోత్సవం సందర్భంగా పలువురు విద్యార్థినులు పాటలు ఆలపించారు. కరాటే ప్రదర్శన ఇచ్చారు. ఇటీవల జరిగిన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఈఓ రమేష్, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ కళ చక్రపాణి, ఎంపీపీలు స్వరూపారాణి, మానస, జెడ్పీటీసీ పూర్మాని మంజుల, వార్డ్ కౌన్సిలర్ దేవదాస్, జీసీ డీఓ పద్మజ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ శారద, సీ డీపీఓ, సఖీ కేంద్రం కేంద్రం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యంపేట చక్కర కర్మాగారాన్ని తిరిగి ప్రారంభిస్తాం..

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

జగిత్యాల జిల్లాలో ఎంతోకాలంగా మూతపడి ఉన్న ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీని త్వరలో పునః ప్రారంభించడానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యవస్థ కాదని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్ర ఐటి మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా నూతన ప్రభుత్వంలో బాధ్యతలు చేపట్టిన అనంతరం మొట్టమొదటి సారిగా జగిత్యాల విచ్చేసిన సందర్భంలో బుధ వారం రాత్రి జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అధ్యక్షతన ఏర్పాటైన సమీక్ష సమావేశంలో జిల్లా ప్రగతి, అభివృద్ధి తదితర అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తో పాటుగా ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్, జగిత్యాల, కోరుట్ల చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మేడిపల్లి సత్యం తో పాటుగా జిల్లా అదనపు కలెక్టర్లు దివాకర, బిఎస్ లత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, ప్రగతి గురించి మరియు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన తర్వాత చేపట్టిన ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం కార్యక్రమం సంబంధించిన వివరాలు, అభివృద్ధి, రాజీవ్ ఆరోగ్యశ్రీ వల్ల పేదలకు పొందిన లబ్ధి తదితర అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో జరిగే అభివృద్ధి అంశంలోప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ కార్యక్రమం చివరి లబ్ధిదారునికి చేరవేయడంలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించేది, బాధ్యతతో ప్రభుత్వానికి సహకరించేది అధికార యంత్రాంగమైనని శ్రీధర్ బాబు అన్నారు. కొత్తగా ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటుగా రాజీవ్ ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంపు పథకాలను సమర్థవంతంగా ప్రవేశపెట్టి నిర్మాణాత్మకమైన ఆలోచనలతో ఈ ప్రభుత్వం ముందుకు వెళు తుందని స్పష్టం చేశారు. ప్రజా పాలన కార్యక్రమంతో ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకం అందేలా చేపట్టడమే ఈ కార్యక్రమం లక్ష్యమని వివరించారు. అలాగే పారిశ్రామిక రంగంను కూడా జగిత్యాల జిల్లాలో అభివృద్ధి పరచాలని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు అన్నారు. సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తో పాటు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు డా. సంజయ్ కుమార్, డా. సంజయ్ తమ తమ నియోజకవర్గాల్లో అవసరమైన అభివృద్ధికి సంబంధించి నిధులు మంజూరు చేయాలని, పెండింగ్ పనులను కొనసాగించాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును కోరారు. ఇక జగిత్యాల నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం సంబంధించి నిధులు, గత 2009 సంవత్సరంలో చేపట్టిన నిర్మాణాలు, లబ్ధిదారులకు అందించడానికి చేపట్టాల్సిన కార్యక్రమాలు తదితర అంశాలపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వివరించారు. ఇంకా మంత్రి శ్రీధర్ బాబు తనదైన శైలిలో అధికారులతో మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు వెళుతున్న తీరును అభినందిస్తూ.. జిల్లా కలెక్టర్ తో పాటుగా అధికార యంత్రాంగం పనితీరును ప్రశంసించారు. సమీక్ష సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్ లు దివాకర, బిఎస్ లతతో పాటుగా అధికార యంత్రాంగం శ్రీధర్ బాబును ఘనంగా సన్మానించారు..

# పరిపాలనపై విద్యార్థినులకు అవగాహణ

**సూర్య పెద్దపల్లి**

జిల్లాలో ప్రజలకు పరిపాలన ఏవిధంగా అందుతుందో అనే అంశంపై విద్యార్థి దశ నుంచి అవగాహణ కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బాలికలతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖలను సందర్శించి వాటి పనితీరును వివరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుంచి కలెక్టర్ వ్యవస్థ ఉందని, గతంలో భూపన్ను వసూలు చేసేందుకు ఈ వ్యవస్థను ఉపయోగించే వారని వివరించారు. స్వాతంత్ర్యం లభించిన తర్వాత దేశ తొలి హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సూచనల మేరకు మన దేశంలో ప్రజా అనుకూల పాలన అందించేందుకు కలెక్టర్ వ్యవస్థను కొనసాగించారని అన్నారు. ప్రస్తుతం ప్రజల ఆశయాల సాధన దిశగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని, ప్రజలకు వివిధ రకాల సేవలు ఒకే చోట నుండి అందించాలనే ఉద్దేశంతో సమీకృత కలెక్టరేట్ లను నిర్మించుకున్నామని అన్నారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు అందే సేవలు, నిర్వహించే అభివృద్ధి కార్యక్రమా లను కలెక్టర్ వివరించారు. అనంతరం పిల్లలతో కలిసి మ్యూజియంను సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన చారిత్రక అంశాలను వివరించారు. సుమారు 20 కోట్ల సంవత్సరాల నుండి 6 కోట్ల సంవత్సరాల క్రితం నాటి వృక్ష శిలాజాలు, డైనోసార్ ఎముక శిలాజాలు, చేప శిలాజాలు, పాతరాగి యుగం పనిముట్లు, శాతవాహన, బ్రిటీష్ కాలానికి చెందిన నాణేలు, మొదలైనవి మ్యూజియంలో ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ప్రాముఖ్యమైన



ప్రదేశాలకు సంబంధించిన ఫోటోలను కలెక్టర్ విద్యార్థులకు వివరించారు. జిల్లాలోని ప్రముఖమైన ప్రదేశాలకు విద్యార్థులను త్వరలో ఎడ్యుకేషన్ టూర్ తీసుకొని వెళ్లడానికి కార్యచరణ రూపొందిస్తున్నామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, సుల్తానాబాద్, అంతర్గాం కెజిబివి, సుల్తానాబాద్ సెయింట్ మెరిస్ స్కూల్ విద్యార్థినులు, పాల్గొన్నారు.

# నియోజకవర్గ పరిధిలో కొత్తగా రోడ్లు వేయండి

## -మంత్రి ని కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం నియోజకవర్గం పరిధిలోని మండల కేంద్రాలను కలిపే ప్రధాన రోడ్లు పూర్తిగా దెబ్బతిని ఉన్న కారణంగా వెంటనే కొత్త రోడ్లు వేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కోరారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ లో మంత్రిని కలిసిన రాజ్ ఠాకూర్ నియోజకవర్గంలోని ఆర్అండ్ బి పరిధిలోకి వచ్చే రోడ్ల దుస్థితిని వివరించారు. ఎల్కలపల్లి నుంచి కన్నాల, కుక్కలగూడూరు నుంచి తక్కలపల్లి, రామగుండం నుంచి రైల్వే స్టేషన్, పోట్యాల నుంచి మర్రిపల్లి, కుక్కలగూడూరు నుంచి విస్సంపేట, ఎంపిడివో కార్యాలయం నుండి రామగుండం, పెద్దంపేట వరకు ఉన్న రోడ్లు పూర్తిగా దెబ్బతిని ఉన్నాయని మంత్రికి వివరించారు. రూ.25 కోట్ల వ్యయంతో ఇట్టి రోడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందని అధికారులు ఇచ్చిన అంచనాలకు సంబంధించిన కాపీని సైతం మంత్రికి అందజేశారు. వెంటనే స్పందించిన మంత్రి ఆర్అండ్ బి పరిధిలోకి వచ్చే రోడ్ల నిర్మాణానికి త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా రామగుండం బి-స్టేషన్ ను విస్తరించి కొత్తగా 800 మెగావాట్ల యూనిట్ ను నిర్మించాలని టీఎస్ జెన్ కో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ అలీ మూర్తుజా రిజ్వి ని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కోరారు. ఇక్కడ ఉన్న 62.5 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రంగా మార్చేందుకు విస్తరణ ప్రారంభ పనులు మొదలు పెట్టాలని కోరుతూ సిఅండ్ఎండికి వినతిపత్రం అందజేశారు.




# కే జీ వి బి నీ తనిఖీ చేసిన అదనపు కలెక్టర్.

**సూర్య ఓదెల**

ఓదెల మండల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం రోజు అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ తనిఖీ చేశారు. జాతీయ బాలికల దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న ఆయన విద్యాలయ పరిసరాలను పరిశీలించిన ఆయన పిల్లలకి అందిస్తున్న భోజనం నాణ్యత, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువు ద్వారా జీవితంలో ఉన్నంత స్థాయికి చేరుకునే అవకాశం ఉందని ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తమ వద్ద అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ నిర్దేశిత లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలన్నారు. బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించి జీవితంలో మంచి పేరు హెూదా సంపాదించుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కూనారపు రేణుకా దేవి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఎమ్మార్వో యాకన్న, ఎంపీడీవో సత్తయ్య, ఎంఈఓ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూదందాల్లో మరో కార్పొరేటర్ అరెస్ట్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కు చెందిన మరో కార్పోరేటర్ అరెస్ట్ అయ్యారు. భూదందాల్లో వసూళ్లకుపాల్పడడంతో కేసు నమోదు చేశారు. సీతా రాంపూర్ ఏరియా కార్పోరేటర్, మాజీ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అనుచరుడు జంగిలి సాగర్ ను అరెస్ట్ చేశామని కరీంనగర్ పోలీసులు తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జంగిలి సాగర్ పై 447, 477, 386, 506 ఐపీసీ సెక్షన్లలో కేసు నమోదు చేశారు. బుధవారం కరీంనగర్ కోర్టులో హాజరు పర్చగా 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది కరీంనగర్ కోర్ట్. సాగర్ ను కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు.

# సింగరేణి "అధికారుల" సంఘం ఎన్నికల్లో హెూరాహెూరు పోరు

## -ఈనెల 28న సి.ఎం.ఓ.ఏ సంఘం ఎన్నికలు -ప్రచారంలో అధికారులు

**సూర్య, సెంటినరీ కాలనీ 01 :**

సింగరేణి సంస్థ లో అధికారుల సంఘం(సిఏంఓఏ) ఎన్నికల్లో అధికారులు గెలుపు కోసం ప్రచారం ప్రారంభించారు. ఈ నెల 19వ తేదీన నామినేషన్లు ముగిసింది. సింగరేణి సంస్థలో 11 ఏరియాలు, జైపూర్ పవర్ ప్లాంట్ లో కలుపుకొని 12 ఏరియాల కమిటీలతో పాటు సెంట్రల్ కమిటీ కి ఎన్నికలు జరగనున్నాయి. సింగరేణి సెంట్రల్ కమిటీలో అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, రెండు ఉపాధ్యక్షులు, రెండు జాయింట్ సెక్రటరీ లు, ట్రెజరర్, జాయింట్ ట్రెజరర్ పోస్టులతో కలుపుకుని మొత్తం 8 పోస్టులు ఉంటాయి. అదే విధంగా ప్రతి ఏరియా కు 8 పోస్టులు ఉంటాయి. సింగరేణి లో 2400 మంది అధికారులు ఉన్నారు. ఈ నెల 28న ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల అధికారి జిఎం(సేఫ్టీ) కె.గురవయ్య వ్యవహరిస్తున్నారు. సెంట్రల్ కమిటీ కి పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అధ్యక్ష పోటీలో ఓసీపీ-1(అర్జీ -3) ఏజీఎం నాలజల రాధాకృష్ణ, గడిపల్లి కృష్ణ ప్రసాద్ (ఎస్.ఎం.ఎం.సి) కిస్టారం ఓసి, కొత్తగూడెం, గోపాల్ సింగ్ (డి.జి.ఎం) ఏ.ఓ శ్రీరాంపూర్, అనుముల వెంకటేశ్వర్ రెడ్డి (డీ.జీ.ఎం) ఏ.ఓ అర్.కే.5-శ్రీరాంపూర్, తాల్లపల్లి లక్ష్మీపతి గౌడ్ (డీ.జి.ఎం) పి.కే ఓసీ - మణుగూరు, పాలడుగు శ్రీనివాస్ (డీ.జి.ఎం) పి.వి.కే 5 ఇంక్లైన్-కొత్తగూడెం, ఉపాధ్యక్షుడి పోటీలో పి. రాజీవ్ కుమార్, డీ.జి.ఎం (ఇ అండ్ ఏం) కార్పొరేట్, మొహ్మద్ అబ్దుల్ ఖాదిర్ (డీ.జి.ఎం) ఆర్కే -5 ఇంక్లైన్ శ్రీరాంపూర్, పోనుగంటి శ్రీనివాస్, అడిషనల్ మేనేజర్ అర్జీ -1, పి.పూర్ణ చందర్, అడిషనల్ మేనేజర్ జే.కే 5 ఓ.సి, (ఇల్లందు ), చంద్రశేఖర రావు రావూరి, అడిషనల్ మేనేజర్, కేటీకే 1 ఇంక్లైన్,(భూపాలపల్లి), పసరగొండ రామకృష్ణ, ఈఈ (ఇ అండ్ ఏం), ఓసి -1(అర్జీ -3), మహమ్మద్ సల్మాన్ ఖాన్, సీనియర్ అండర్ మేనేజర్, జీడికే 2 ఇంక్లైన్ (అర్జీ -1), సలీం షేక్, డిప్యూటీ మేనేజర్, జీ.కే ఓసి ( కొత్తగూడెం), తుమ్మ మధుసూదన్, డిప్యూటీ మేనేజర్, ఓసి -2(అర్జీ - 3), సిరమశెట్టి రవీందర్, డిప్యూటీ సూపర్డెంట్ ఇంజనీర్, ఎం.అర్.ఎస్ (భూపా లపల్లి), జనరల్ సెక్రెటరీ పోటీలో ఎన్.వి. రాజశేఖర్ రావు, అడిషనల్ జనరల్ మేనేజర్ ( హైదరాబాద్), పి.సత్తిరెడ్డి, సూపర్ అండి ఇంజ నీర్ (డ్రిల్లింగ్), ఎక్స్ప్లోరేషన్ - కార్పొరేట్, విత్త నాల రామకృష్ణ , (డీ.జి.ఎం), స్టోర్స్ - కార్పొరేట్, పెద్ది నరసింహులు సూప రైంట్ ఇంజనీర్, ఓసి -3(అర్జీ -2), జాయింట్ జనరల్ సెక్రెటరీ పోటీలో కోర్ర హాతి రామ్ ( డీ.జి.ఎం), కార్పొరేట్, రామపోగు కిరణ్ రాజ్ కుమార్, డిప్యూటీ సీఎంఓ, ఏరియా హాస్పిటల్ ( అర్జీ -1), అతిథన్ కార్తీక్, డిప్యూటీ సూపరిండెంట్ ఇంజనీర్, జీడికేట్ 2 ఇంక్లైన్ (అర్జీ -1), అమర్లపాడు కృష్ణమూర్తి, డిప్యూటీ సూపర్డెంట్ ఇంజనీర్, ఓ.సి 3( అర్జీ -2), తేజా వత్ వీరన్న ఈ.ఈ( ఈ అండ్ ఏం), జీకే ఓసి - కొత్త గూడెం, దాసి నాగ వర్ధన్, సీనియర్ అండర్ మేనేజర్ ( మణుగూరు), గౌక వెంకట్ రావు, సీనియర్ లా ఆఫీసర్, ( లా హైదరాబాద్), తాటిపాముల శ్రీనివాస్, జూనియర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సి.డబ్లు.ఎస్( కార్పొరేట్), మాలోత్ రాంబాబు, సీనియర్ అండర్ మేనేజర్, ప్రాజెక్ట్ ప్లానింగ్ ( కార్పొరేట్), దీటి చంద్రమౌళి, సీనియర్ సర్వే ఆఫీసర్, ఓ.సి -3 ( అర్జీ -2), ఎస్.జక్కు రెడ్డి, అడిషనల్ మేనేజర్, టీ యార్డ్ ( శ్రీరాంపూర్), చిమ టూరి రాజగోపాల్ , సూపరిండేంట్ సర్వే ఆఫీసర్ ( భూపాలపల్లి), మనోజ్ కుమార్, అడిషనల్ మేనేజర్, కేటీకే 5 ఇంక్లైన్( భూపాలపల్లి), అకుమల డి.ఏ ప్రశాంత్, డిప్యూటీ సూపరిండెంట్ ఇంజనీర్, పికే ఓసి (మణుగూరు), ట్రెజరర్ పోటీలో ఇజ్జగిరి నరేష్ , సీనియర్ అకౌంటెంట్ ఆఫీసర్ (కార్పొరేట్), కే మధుబాబు ఫైనాన్స్ మేనేజర్ (ఇల్లందు), జాయింట్ ట్రెజరర్ పోటీలో కొమ్మూరి శేష శ్రీ , మేనేజర్ ఐటి ( కొత్తగూడెం), బండి రాజగోపాల్, పర్సనల్ మేనేజర్ (కార్పొరేట్), పి లోకేష్ రెడ్డి మెడికల్ సూపరిండెంట్ ( శ్రీరాంపూర్) లు పోటీల్లో ఉన్నారు. ఈ మేరకు తమ ప్యానెల్ ద్వారా ప్రచారం చేస్తున్నారు.

# అవిశ్వాస తీర్మానం పై ఉత్కంఠ

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపాలిటి ప్రత్యేక సమావేశం గురువారం జరగనున్నది. ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావుపై డిసెంబర్ 29న పొనగంటి మల్లయ్య ఆధ్వర్యంలో 20మంది కౌన్సిలర్ల సంతకాలతో అవిశ్వాస తీర్మాణంపై అధికారులకు ఫిర్యాదు చేశారు. కాగా 24 గంటల అనంతరం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో చైర్మన్ రాజేశ్వర్ కు మద్దతు ఇస్తున్నట్లు 23 మంది సంతకాలతో కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ నేపథ్యంలో జనవరి 25న సమావేశం జరిపి, అవిశ్వాసంపై ఓటింగ్ జరపాలని నిర్ణయించారు. వాస్తవానికి ఇరు వర్గాల వారికి 15 మంది కౌన్సిలర్లు మద్దతు ఇస్తున్నట్లు సమాచారం. కాగా గత 26 రోజులుగా పొనగంటి మల్లయ్యతో పాటు చైర్మన్ రాజేశ్వర్ రావు వేర్వేరుగా క్యాంప్ లు నిర్వహిస్తూ తమ దగ్గర ఉన్న కౌన్సిలర్లు చేజారిపోకుండా కాపాడుకుంటున్నారు. గురువారం సమావేశం నిర్వహించాలంటే మొత్తం సభ్యుల్లో 2/3 అంటే 20 మంది సభ్యులు అవసరముంటారు. 20 మంది సభ్యులు సమావేశంలో లేకుంటే కోరం లేని కారణంగా సమావేశం రద్దయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పొనగంటి మల్లయ్య వర్గం వారు 20మంది సభ్యుల మద్దతు కూడగట్టుకోవడానికి అధికార కాంగ్రెస్ పార్టీ అండదండలతో ప్రయత్నం చేస్తున్నారు. ఇదే సమయంలో ఎలాగైనా మున్సిపాలిటి రద్దు చేయించాలని చైర్మన్ వర్గం వారు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటి వరకు ఉన్న సభ్యుల బలం సమావేశం వరకు కొనసాగుతుందో లేక తక్కెడ తారుమారై కౌన్సిలర్లు మరో క్యాంప్ కు దూకి అంచనాలు తలకిందులు చేస్తారా....? అని పట్టణ ప్రజలు ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. అయితే పట్టణ సమస్యలను, పరిపాలనను గాలికి వదిలి, నెల రోజులుగా క్యాంప్ రాజకీయాలలో కొనసాగుతున్న 30 మంది కౌన్సిలర్లపై పట్టణ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని లక్ష్మాజిపల్లి గ్రామంలో అనారోగ్య కారణాల వలన వ్యక్తి ఉరి వేసుకుని చనిపోయిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే లక్ష్మాజిపల్లి గ్రామానికి చెందిన నల్లా మల్లారెడ్డి( 37 ) అనారోగ్యం కారణంగా బాధపడుతూ తనకు క్యాన్సర్ వస్తుందేమోనని భయపడి జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉరి వేసుకుని చనిపోయినట్టు, అతని మృతి పై ఎటువంటి అనుమానం లేదని అతని తల్లి నల్లా సరోజన ఇచ్చిన దరఖాస్తు మేరకు ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉత్తమ సింగరేణియన్ గా జిఎం(కో-ఆర్డినేషన్) మాసిరాగాని సురేష్

**-సంస్థకు అందించిన అత్యుత్తమ సేవలకు లభించిన గుర్తింపు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి వ్యాప్తంగా అత్యుత్తమంగా సేవలు అందించే అధికారులకు లభించే అత్యున్నత పురస్కారమైన "ఉత్తమ సింగరేణియన్ అవార్డు" ఈ ఏడాది జనరల్ మేనేజర్(కో ఆర్డినేషన్ మరియు చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్) మాసిరాగాని సురేష్ ను వరించింది. ప్రతీ ఏడాది రిపబ్లిక్ డే సందర్భంగా ఏరియా నుంచి ఒక్కో అధికారిని ఉత్తమ అధికారి గా, అలాగే అన్ని ఏరియాల్లో కలిపి అత్యుత్తమ అధికారుల్లో ఒకరిని ఉత్తమ సింగరేణియన్ గా ఎంపిక చేసి సన్మానించుకోవడం జరుగుతుంది. ఈ ఏడాది ఈ ప్రతిష్టాత్మక పురస్కారానికి మాసిరాగాని సురేష్ పేరును అవార్డుల ఎంపిక కమిటీ సిఫార్సు చేసింది. గత 36 సంవత్సరాలుగా ఆయన కంపెనీకి అందించిన విశిష్ట సేవలను, సమర్ధ నాయకత్వ పటిమను గుర్తించి ఉత్తమ సింగరేణియన్ గా ఎంపిక చేయడం విశేషం. 1987 సంవత్సరంలో మైనింగ్ గ్రాడ్యుయేట్ ట్రైనీగా సింగరేణి సంస్థలో చేరిన ఆయన తన 36 సంవత్సరాల సర్వీసులో 34 సంవత్సరాలు కూడా బొగ్గు గనుల్లోని ఉత్పత్తి విభాగాలలో పనిచేయడం విశేషం. ప్రస్తుత ములుగు జిల్లా జంగాలపల్లి లో జన్మించిన ఆయన అంచెలంచెలుగా ఎదుగుతూ.. జనరల్ మేనేజర్(కో-ఆర్డినేషన్) స్థాయికి చేరుకున్నారు. అలాగే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ గా, సింగరేణి సేవా సమితి వైస్ ప్రెసిడెంట్ గానూ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ గా ఆయన పని చేసిన ఇల్లందు, రామగుండం 2, శ్రీరాంపూర్ ఏరియాలలో నూటికి నూరు శాతం పైగా లక్ష్యాలు సాధించారు. రక్షణకు అధిక ప్రాధాన్యతనిచ్చి పనిచేసిన నేపథ్యంలో కేకే 5 గని మేనేజర్ గా, కోయగూడెం ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ గా ఆయన భారత రాష్ట్రపతి గారి చేతుల మీదుగా రెండుసార్లు నేషనల్ సేఫ్టీ అవార్డు అందుకున్నారు. అలాగే అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా ఏరియా స్థాయిలో గత ఏడాది ఆగస్టు 15 సందర్భంగా సీఎండీ చేతుల మీదుగా ఉత్తమ అధికారి గానూ అవార్డును అందుకున్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని చేనేత సహకార సంఘం ఆవరణలో "తెలంగాణ చేనేత ఐక్య వేదిక క్యాలెండర్" ను బుధవారం రాష్ట్ర ప్రచార కార్యదర్శి జడల చిరంజీవి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షుడు ఎలిగేటి ఉపేందర్, ఉపాధ్యక్షులు వేముల యాదగిరి, పద్మశాలి సంఘం అధ్యక్షుడు సంగెం సత్యనారాయణ, జిల్లా నాయకులు చిలుకమారి శ్రీనివాస్, రాజేందర్, సదానందం, సాయి పాల్గొన్నారు.



# మంగేళలో లిఫ్ట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య, బీర్పూర్**



బీర్పూర్ మండలం మంగేల గ్రామంలో 70 లక్షలతో 600 ఎకరాలకు సాగు నీరు అందించే నిమిత్తం పునః నిర్మాణం చేసిన లిఫ్ట్ ను జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కే డి సి సి జిల్లా సభ్యులు ముప్పాళ్ళ రాంచందర్ రావు,సీనియర్ నాయకులు కొలుముల రమణ,మండల పార్టీ అధ్యక్షులు నారపాక రమేష్, సర్పంచులు ఫోరం అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,శారద నరేందర్, డి ఈ చక్రు నాయక్,ఉప సర్పంచ్ దుంపేట వెంకటేష్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, నాయకులు మల్లేశం, రాస శంకర్, సతీష్,రాజు, సర్పంచులు, ఎంపీటీసీలు,ఎస్కె ఏజెన్సీ సిబ్బంది,వార్డు సభ్యులు, రైతులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు

**సూర్య, తంగళ్లపల్లి**



సారంపల్లి గ్రామంలో తంగళ్ళపల్లి మండల జెడ్పిటిసి పుర్మని మంజుల లింగారెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాల్గం ప్రవీణ్ జె (టోనీ),సారంపల్లి గ్రామ ప్రజాప్రతినిధులు.ఈ కార్యక్రమంలో సారంపల్లి గ్రామ సర్పంచ్ రమేష్,ఉపసర్పంచ్ పరశురాములు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగల రాజు ,మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్,సుంచుల కిషన్, రాములు ,అభిషేక్, నవీన్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**- అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్**

**సూర్య, తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలం లోని తంగళ్ళపల్లి, రామన్నపల్లి, బస్వాపూర్ లోని రైస్ మిల్లులను జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్, పౌర సరఫరాల శాఖ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. భారత ఆహార సంస్థ(ఎఫ్సీఐ)కి రైస్ మిల్లర్ లు సరఫరా చేయాల్సిన బియ్యం ఈ నెల 31 వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రోజువారీగా లక్ష్యం నిర్దేశించుకుని బియ్యం సరఫరా ప్రక్రియ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. తనిఖీలో జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, మేనేజర్ జితేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# విరసం మహాసభ పోస్టర్ ఆవిష్కరణ.

**సూర్య, పెద్దపల్లి**



విప్లవ రచయితల సంఘం 29వ మహాసభలు ఈనెల 27, 28 తేదీల్లో విజయవాడలో జరుగుతాయని విరసం ఉమ్మడి జిలా కన్వీనర్ బాలసాని రాజయ్య తెలిపారు. పెద్దపల్లిలో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద బుధవారం మహాసభల కరపత్రాలు, పోస్టర్లు ప్రజా సంఘాల నాయకులు విడుదల చేశారు. మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మాదన కుమారస్వామి, శ్రీపతి రాజగోపాల్, పుల్ల సుచరిత, నార వినోద్, బండారి రాజలింగయ్య, గుమ్మడి కొమురయ్య, గాండ్ల మల్లేషం, రాజు, మార్వాడీ సుదర్శన్, వెల్తురు సదానందం, తిర్రి బాలకృష్ణ, పులిపాక రవిందర్, గాంధారి సమ్మయ్య, పొన్నాల దినేష్, మల్యాల సాయి, గూళ్ల రాజు, బొంకూరి సురేందర్ సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ గర్ల్స్ చైల్డ్స్ డే సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం నందు నేషనల్ గర్ల్స్ చైల్డ్ డే సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. జాతీయ బాలిక దినోత్సవం రోజున గర్ల్స్ చైల్డ్ ఎంపవర్ మెంట్ క్లబ్ ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ నాటిక, ఎడ్యుకేషన్ వాల్యూ నాటిక, ఆటల పోటీలు, డ్రాయింగ్ కాంపిటీషన్, సైన్స్ ఫెయిర్, డాన్సులు, పాటలు పాడడం వంటి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి లావణ్య, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కృషి

## - ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్

**సూర్య, మెట్ పల్లి**

పట్టణంలోని అన్నీ వార్డ్ ల్లో అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బుధవారం శాసనసభ్యులు డా, కల్వకుంట్ల సంజయ్ పురపాలక సంఘం సాధారణ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు.చైర్ పర్సన్ శ్రీమతి రాణవేణి సుజాత అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని ఇరవై ఆరు వార్డులలో అభివృద్ధి పనుల పై దృష్టి సారించామని గౌరవ కౌన్సిలర్ ల సహకారంతో అన్ని వార్డులలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. మిషన్ భగీరథ పనులు ఎండాకాలం వచ్చేలోగా పూర్తిచేయాలని అవసరం ఉన్నచోట కరెంటు స్తంభాలు వేయించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయలు ఏర్పరచాలని అన్నారు. పాఠశాలకు టైం కు రాని టీచర్లపై చర్యలు తీసుకోవాలని అలాగే మున్సిపల్ లో పరిధిలో ఉన్న సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం రెండవ వార్డ్ కౌన్సిలర్ యమ రాజయ్య మాట్లాడుతూ తమ వార్డులో స్మశాన వాటిక బోరు రిపేరు చేయించి,కరెంట్ హై టెన్షన్ వైర్లు షిఫ్ట్ చేయాలని కోరారు. 18 వ వార్డు కౌన్సిలర్ చెట్లపెల్లి మీనా మాట్లాడుతూ వార్డ్ లో పెద్ద డ్రైనేజీ పనులు పూర్తి చేసి కొత్త పెన్షన్లు ఇప్పించాలని అన్నారు. 14వ వార్డు కౌన్సిలర్ మర్రి పోచయ్య మాట్లాడుతూ మున్సిపల్ కు పది కోట్ల నిధులు మంజూరు అయినందున వాటితో కొత్త సీసీ రోడ్లు వేసి,స్మశాన వాటిక వేయాలని అలాగే వెంకటేశ్వర గుండు వరకు నూతన స్తంభాలు వేసి స్ట్రీట్ లైటు పెట్టాలని అన్నారు, వెల్లుల్ల రోడ్డు లో హిందూ స్మశాన వాటికలో కరెంటు సరిగ్గా రావడం లేదని ఆ సమస్య ను పరిష్కారం చేయాలని అన్నారు. నాలుగవ వార్డ్ కౌన్సిలర్ అంగడి పురుషోత్తం తమ వార్డు లో ప్రభుత్వ పాఠశాల లో టీచర్స్ తమ విధులకు సక్రమంగా రావడంలేదని వారిపై చర్యలు తీసుకోవాలని, అలాగే 5 వార్డ్ కౌన్సిలర్



బంగారు కాళ్ళ కిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అదనపు క్లాస్ రూములు, మూత్రశాలలు నిర్మించాలని తెలపడం జరిగినది. కౌన్సిలర్స్ తెలిపిన సమస్యలను చైర్ పర్సన్, మరియు ఎమ్మెల్యే పరిశీలించి ఆయా పనులను త్వరలోనే పూర్తి చేయిస్తామని సభాముఖంగా తెలపడం జరిగినది. సాధారణ సమావేశంలో ప్రవేశపెట్టిన తొమ్మిది అంశాలను ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ , వాటర్ గ్రిడ్ డిఇ, విద్య శాఖ డిపార్ట్మెంట్ , విద్యుత్ శాఖ డిపార్ట్మెంట్ ఏఈ అమరేందర్, ఇతర ఉన్నత అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

## న్యాయమూర్తి పాలడుగు అలేఖ్య

**సూర్య, హుజురాబాద్**



సమాజంలో సగానికి పైగా స్త్రీలు ఉన్నప్పటికీ బాలికల విషయంలో ఇంకా కొంత వివక్ష ఉందని, ఆత్మ విశ్వాసంతో వారు ముందుకు వెళ్లాలని హుజురా బాద్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పాలడుగు అలేఖ్య అన్నారు. బుధవారం పట్టణంలో హుజురాబాద్ పట్టణంలో న్యూ కాకతీయ, హైస్కూల్ లో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు ఇన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని అన్నారు. బాలురకు, బాలికలకు పలు విషయాల్లో వ్యత్యాసం చూపుతున్న కారణంగా బాలికలు అనేక సందర్భాల్లో అడ్డంకులు ఏర్పడుతున్నాయని అన్నారు. ఆత్మవిశ్వాసంతో విద్యారంగమే కాకుండా తమ ప్రతిభను చూపడానికి ప్రయత్నించాలని అన్నారు. బాలికల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక చట్టాలను చేసిందని, వాటిని తెలుసుకోవాలని అన్నారు. బాల్యవివాహాలకు దూరంగా ఉండాలని, దానివల్ల నష్టపోవడం జరుగుతున్నది అన్నారు. బాలికలు చదువుకోవడం వల్ల వారికి మంచి భవిష్యత్తు లభిస్తుందని అన్నారు. బాలిక వివక్షతను తగ్గించడానికి అనేక చట్టాలు ఉన్నాయని, వాటి ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. బాలికలను శారీరకంగా, మానసికంగా ఎలాంటి ఇబ్బందులకు గురిచేసిన చట్టం ద్వారా రక్షణ పొందే హక్కు ఉందని, మొహ మాటపడి చట్టాన్ని వాడుకోకుండా ఉండకూడదని అన్నారు. బాలికలు కూడా ఇతరులపై ఆధారపడకుండా తమ సొంత కాలుపై నిలబడి గొప్పవారు కావాలని ఆకాంక్షించారు. రాబోయే కాలంలో అన్ని రంగాల్లో మహిళలు విస్తరించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు యతిపతి అరుణ్ కుమార్, న్యాయవాదులు కాసు ఐలయ్య, వేముల మాధవి, కాకతీయ కారస్పాండెంట్ రాజ్ కుమార్ యాదవ్, డైరెక్టర్ గోపాల్, వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించిన కౌన్సిలర్లు

**సూర్య-కోరుట్ల**

కోరుట్ల మున్సిపల్ లో అధికారులునిధులు పక్క దారి మళ్ళిస్తున్నారని బుధవారం జరిగిన మున్సిపల్ అత్యవసర సమావేశంలో పలువురు కౌన్సిలర్లు ఆరోపించారు కోరుట్ల మున్సిపల్ అత్యవసర సమావేశంఎజెండాలోని మొదటి అంశం మున్సిపల్ జనరల్ ఫండ్ లో డబ్బులు లేక సిబ్బందికి నెల జీతాలు ఇవ్వలేని పరిస్తుతుల నేపత్యంలో పట్టణ ప్రగతి మున్సిపల్ సాధారణ నిధుల నుండి 7,50000/-పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ కోసం కేటాయించాలని ,మొదటి అంశం విడ్డురంగా ఉందని 15వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అడెపు కమలమధు ప్రశ్నించారు. సదరు అంశంను టాయిలెట్ల నిర్వహణ పేరుతో పక్క దారి పట్టించేప్రయత్నం చేస్తున్నారని ఈ అంశాన్ని రద్దు చేయాలని వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ ,కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషన్, తిరుమల వసంత గంగాధర్, నాజీయపర్వీన్ నయీమ్, సంగ మాలతీ లు సమావేశంలో డిమాండ్ చేశారు.

# బాల్య వివాహాలతో సమాజానికి చేటు

## - తహాశీల్దార్ విజయ్ కుమార్

**సూర్య, హుజురాబాద్**



సమాజంలోని అవలక్షణమైన బాల్యవివాహాలు సమాజ ప్రగతిని అడ్డుకుంటాయని, అవి సమాజానికి చేటు చేస్తాయని హుజురాబాద్ తహాశీల్దార్ విజయ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా సంక్షేమ శాఖ సమగ్ర బాలల అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మండల బాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బాలుల హక్కుల రక్షణ కోసం అనేక చట్టాలు చేస్తుందని, కానీ ప్రజల నుండి సరైన సహకారం అందినప్పుడే అధికారులు వాటిని పూర్తి చేయగలుగుతారని అన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతగా బాలల హక్కులకు భంగం వాటిల్లినప్పుడు తప్పనిసరిగా 1098 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని అన్నారు. మండలంలో ఉన్న మండల స్థాయి బాలల రక్షణ కమిటీ సభ్యులు ?స్పందించి బాల్యవివాహాలను అరికట్టడానికి ప్రయత్నిస్తారని అన్నారు. బాలల పరిరక్షణ కమిటీల ఏర్పాటు, విధి విధానాలు, బాలల హక్కుల పరిరక్షణ, బాలల చట్టాల గురించి బాల కార్మిక, బాల్యవివాహాల నిర్మూలన, లైంగిక వేధింపులు, భృణ హత్యలు నిర్మూలన, విద్యాహక్కు చట్టం, వివిధ చట్టాల పైన అవగాహనా కల్పించాలని అన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం అందరు సహకరించాలని, 18 సంవత్సరాల లోపు పిల్లలకు సంబంధించి ఏదైనా సమస్య దృష్టికి వస్తే కమిటీ దృష్టికి గాని, పోలీస్ వారి 100 సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎంపీడీవో జయశ్రీ, సిడిపిఓ భాగ్యలక్ష్మి, ఎస్ఐ సాంబయ్య, ఎంపిఓ వేముల సురేందర్,ఎంఈవో కేతిరి వెంకట నరసింహారెడ్డి, సూపర్ వైజర్ తిరుమల, బాలల పరిరక్షణ అధికారి రమేష్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సూపర్ వైజర్ దూడం కుమారస్వామి, ఆర్ఐ రంజిత్, మెడికల్ ఆఫీసర్, పూజారులు, పాస్టర్లు, అంగన్ వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నువ్వులలో విత్తన శుద్ధిపై రైతులకు అవగాహన

**సూర్య రుద్రం**



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల పొలస జగిత్యాల విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా బుధవారం రుద్రంగి మండలం మానాల గ్రామంలో నువ్వులలో విత్తన శుద్ధి చేసి విత్తడంపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నువ్వులలో తొలిదశలో ఆశించే తెలగుళ్ల నుండి పంటను కాపాడుకోవడానికి కిలో విత్తనానికి 3గ్రా మంకోజెబ్తో విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. పంట తొలి దశలో రసం పీల్చే పురుగుల బారి నుండి కాపాడుకోవడానికి ఇమిడాక్లోప్రిడ్ 2 మి.లి కిలో విత్తనానికి కలిపి శుద్ధి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విజయ్, విద్యార్థులు అఖిల, సింధూజ, అమూల్య, సుష్మప్రియాంక, రైతులు పాల నర్సు, గంగు, రాజు, లాల్, రవీంధర్ లతో పాటు పాల్గొన్నారు.

# అగ్ర దేశం అమెరికా నుంచి మరోసారి త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ఎస్ఆర్ కృష్ణ కు పిలుపు

-గతంలో ఆహ్వానం మేరకు అమెరికాలో త్రీడీ ఆర్ట్ వేసిన కృష్ణ -దేశానికి ప్రాతినిధ్యం వహించడం తన అదృష్టమని వాక్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



అగ్రదేశం అమెరికాకు చెందిన నగరం ఫ్లోరిడా లో ప్రతి సంవత్సరం అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే 30వ లేక్ వర్త్ బీచ్ స్ట్రీట్ పెయింటింగ్ ఫెస్టివల్ కి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అంతర్జాతీయ ఆర్టిస్టులు పాల్గొంటారు. ఈ ఏడాది ఫిబ్రవరి 24, 25 తేదీల్లో జరిగే ఈ ఆర్ట్ ఫెస్టివల్ కి ఫెస్టివల్ నిర్వహకులు లారెన్ బెన్నెట్, భారత్ నుంచి త్రీడీ ఆర్టిస్ట్ కృష్ణ ని ఆహ్వానించారు. గతంలో కృష్ణ అమెరికాలో జరిగిన డౌన్ టౌన్ మిన్నియాపోలిస్ స్ట్రీట్ ఆర్ట్ ఫెస్టివల్ కి ఆహ్వానం మేరకు వెళ్లి, త్రీడీ ఆర్ట్స్ చిత్రీకరించారు. త్రీడీ ఆర్ట్ పైన ఆసక్తి ఉన్న అమెరికా వాళ్లకి వర్క్ షాప్ నిర్వహణకి కూడా ఏర్పాట్లు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న గొప్ప గొప్ప కళాకారులతో, అమెరికాలో భారత దేశానికి ప్రాతినిధ్యం వహిస్తు త్రీడీ చిత్రాలు గీయడం ఒక గొప్ప అనుభూతి అని కృష్ణ అన్నారు. ఈ భారతీయ పురాతన కళకి భారత్ లో అవగాహన రావాలని, అభివృద్ధి జరగాలని, కృష్ణ ప్రతి చిన్న సందర్భానికి త్రీడీ ఆర్ట్ చేసి, ప్రదర్శిస్తున్నారు. ఆసక్తి ఉన్న దేశ, విదేశీ వాళ్లకి కూడా ఆన్ లైన్ ద్వారా త్రీడీ ఆర్ట్ నేర్పిస్తున్నారు కృష్ణ.

# దత్తత చట్టభద్దంగా తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ పమేల సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



దత్తత చట్ట ప్రకారం తీసుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి అన్నారు. బుధవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో శిశు గృహ లో ఉన్న నాలుగు నెలల బాబును మహిళా శిశు సంక్షేమ ద్వారా దత్తత పొందిన తల్లీ తండ్రులకు బాబు ను సంబందించిన పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ ధనలక్ష్మి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్,సీడీపీఓ కస్తూరి, శిశు గృహ మేనేజర్ తేజశ్విని, రాజేష్, రమేష్, క్లిష్టఫర్ తల్లితండ్రులు పాల్గొన్నారు.

# సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులకు అన్నదానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 ఏరియా సానిటరీ ఇన్స్పెక్టర్ బి.ఎస్.ఆర్ ఆంజనేయులు ఈ నెల 12వ తేదీన అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి జ్ఞాపకార్థంగా బుధవారం సెంటినరీ కాలనీలోని ఫిల్టర్ బెడ్ ప్రాంగణంలో సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దానితో పాటు కాంట్రాక్ట్ వర్కర్స్ కి టిఫిన్ బాక్స్ పంపిణీ చేయడం కూడా జరిగింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి వారికి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 సివిల్ డీజీఎం పీవీఎన్ పద్మరాజు, సివిల్ సూపర్వైజర్లు బెల్లం శ్రీనివాస్,ఎండీ. యాకుబ్ పాషా, సివిల్ డిపార్ట్మెంట్ మరియు ఫిల్టర్ బెడ్ సిబ్బంది ,కాంట్రాక్ట్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ డ్రైవర్లకు ఘనంగా సన్మానం

**సూర్య, హుజురాబాద్**



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా బుధవారం హుజురాబాద్ ఆర్టీసీ బస్టాండ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఠాకూర్ ఈశ్వర్ సింగ్ మాట్లాడుతూ డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు ప్రశాంతమైన మనస్సును కలిగి ఉండాలని అన్నారు. డ్రైవర్ల చేతిలోనే ఆయన కుటుంబ భవిష్యత్తుతో పాటు బస్సులోని ప్రయాణికుల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని అన్నారు. డ్రైవర్స్ డే సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనపరచిన డ్రైవర్లకు శాలువా కప్పి గులాబీ పువ్వులు ఇచ్చి సన్మానించారు. డిపో మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ డ్రైవర్లు అందరూ ప్రమాదాలు జరగకుండా ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్పిస్తున్న డ్రైవర్లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సర్వర్ పాషా, శ్రీకాంత్ గౌడ్, డిపో అసిస్టెంట్ మేనేజర్ సమ్మయ్య, ఎల్ఓ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28న హుజురాబాద్ కు కోదండరాం రాక

**సూర్య, హుజురాబాద్**

పీవీ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ ఆదివారం హుజురాబాద్ సిటీ సెంటర్ లో నిర్వహించే సమావేశానికి టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం రానున్నారని సాధన సమితి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సదానందం, వేల్పుల రత్నం, పొడిశెట్టి వెంకట్రాజం, ఆలేటి రవీందర్, వేల్పుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ నిరంకుశ పాలనకు ప్రజలు చరమ గీతం పాడారు

## ● 6 గ్యారంటీలు అమలు చేసి తీరుతాం ● ఐటీ శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**సూర్య, చొప్పదండి**

10 ఏళ్ల కెసిఆర్ నిరంకుశ పాలనకు ప్రజలు చరమ గీతం పాడారని, ప్రజా ప్రభుత్వం వచ్చిందని రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ధర్మపురి నియోజకవర్గ పర్యటనకి వెళ్తున్న నేపథ్యంలో చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడు, ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థి నాయకులు మేడిపల్లి సత్యంను భారీ మెజారిటీతో గెలిపించిన చొప్పదండి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలను తెలియజేస్తూ, గెలిచిన నెల రోజుల్లోనే జనరంజక పాలన సాగిస్తున్న ప్రజా ప్రభుత్వానికి మీ సంపూర్ణ మద్దతు అందించాలని కోరారు. ప్రతిపక్ష భారాస పార్టీ అధికారంలో ఉన్న 10 సంవత్సరాల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక, కాంగ్రెస్



ప్రభుత్వంపై నెల రోజులకే విమర్శలు చేయడం వారి రాక్షస ఆనందానికి నిదర్శనం అన్నారు. చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని, భవిష్యత్తులో ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చెందేలా నేను బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇంతటి ఘన స్వాగతం పలికిన చొప్పదండి నియోజకవర్గ ప్రజలకు, శాసనసభ సభ్యులు మేడిపల్లి సత్యం ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, వైస్ ఎంపీపీ మునిగాల విజయలక్ష్మి చందు, సర్పంచ్ చిలుక లింగయ్య, ఎంపిటిసిలు కూకట్ల తిరుపతి, కట్టెకోల తార లక్ష్మణ్, నాయకులు ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్ గౌడ్, గుంటి మల్లయ్య, కడారి శంకర్, గుర్రం రమేష్ గౌడ్, కొత్తూరు మహేష్, నిజానపురం చందు, దూస అనసూయ, పెరుమాండ్ల రవీందర్, పెద్ది రాజేందర్, సంబోజి సునీల్, చిలుక సంజీవ్, గొల్లె సంపత్, చుప్ప శ్రీనివాస్, కట్టెకొల శ్రీనివాస్, లింగంపల్లి మల్లయ్య, పెరుక శ్రీనివాస్, కట్టేకోల నవీన్, ఈర్ల స్వామి, ఆదిరెడ్డి, జక్కుల అనిల్, జాడి రాజు, కోలపురి శ్రీకాంత్, బూస భీమయ్య, నల్లాల అఖిల్, బండారి వినోద్ కుమార్, తాండ్ర వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## పివి హుజురాబాద్ జిల్లా సాధన సదస్సును విజయవంతం చేయండి

**సూర్య, వీణవంక**

ఈనెల 28 న హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ హాల్ లో జరిగే పివి హుజురాబాద్ జిల్లా సాధన సదస్సును విజయవంతం చేయాలని మండల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మర్రి స్వామి యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం వీణవంక మండల కేంద్రంలో విలేఖర్లతో ఆయన మాట్లాడుతూ ఈ సదస్సుకు ఆచార్య కొందరాం హాజరవుతున్నారు. దీనికి మండలములోని అన్ని వర్గాల ప్రజలతో పాటు పార్టీల కతీతంగా నాయకులు పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా సాధన కమిటీ కన్వీనర్ బీమోజ్ సదానందం, స్టీరింగ్ కమిటీ సభ్యులు పి. వెంకట రాజం, వేల్పుల రత్నం, ప్రభాకర్, మాజీ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు మ్యాక వీరయ్య, కాంగ్రెస్ నేతలు మిరియాల సమ్మిరెడ్డి, నాగిడి రామ్ రెడ్డి, ప్రకాష్, మధునయ్య, రవీందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్జీ-3, ఏపిఎ ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆర్జీ-3 %డ% ఏపీ.ఏ ఏరియా ల ఉత్తమ అధికారుల, ఉద్యోగుల వివరాలను పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ సింగరేణియన్ గా ప్రకాష్ లాల్ శర్మ(ఓసీపీ-2), ఆపాల లక్ష్మీనారాయణ(అడ్రియాల), ఉత్తమ అధికారులుగా మాగంటి కాశీ విశ్వేశ్వర రావు, కె.జనార్ధన్, ఉత్తమ ఉద్యోగులుగా ఐనాల సాయి శ్రీనివాస్(అడ్రియాల), జీడుల రాజ్ కుమార్, విన్నెకోట సుబ్బారావు(ఓసీపీ-1), ఠాకూర్ రూపేష్ సింగ్(ఓసీపీ-1), ఈగ చంద్రయ్య(ఓసీపీ-1), పినకాసి మల్లికార్జున్(ఓసీపీ-2), కట్ల రవి కుమార్(ఓసీపీ-2) లను ఎంపిక చేశారు. బెస్ట్ సింగరేణియన్, ఉత్తమ అధికారులను కొత్తగూడెం లో నిర్వహించే సెంట్రల్ ఫంక్షన్ లో, ఉత్తమ ఉద్యోగులను సెంటినరీ కాలనీ లో నిర్వహించే కార్యక్రమంలో ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన నియోజకవర్గ కాంగ్రెస్ నేత

**సూర్య, వీణవంక:**

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రెడ్డి రాజుల కనుకయ్య బుధవారం మృతి చెందగా సమాచారం అందుకున్న నర్సింగాపూర్ గ్రామానికి చెందిన నియోజకవర్గ కాంగ్రెస్ నేత కొమ్మిడి రాకేష్ రెడ్డి తో గ్రామస్తులు మృతుని కుటుంబ సభ్యులతో మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపి, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా అదే గ్రామానికి చెందిన ముద్దం రాజమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను రాకేష్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట సతీష్, విద్యాసాగర్, సమ్మయ్య సార్, మల్లయ్య, శ్రీనివాస్ గౌడ్ తో రాకేష్ రెడ్డి యువ సైన్యం సభ్యులు పాల్గొన్నారు.

## ముగిసిన యువజన క్రీడోత్సవాలు

**సూర్య, హుజురాబాద్**

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన యువజన ఉత్సవాలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ విష్ణు మాట్లాడుతూ యువత క్రీడలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, శారీరక దృఢత్వం కోసం ఆటలు తోడ్పడతాయని అన్నారు. స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ లను యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మహనీయుల జయంతిని పురస్కరించుకుంటూ మరెన్నో సేవ కార్యక్రమాలు చేసే విధంగా యువత పాత్రను ఉండాలని అని అన్నారు. అలాగే దేశం కోసం, ధర్మం కోసం పాటుబడిన వారిలో వీరు ఎంతో కీలక పాత్ర పోషించారని అన్నారు. యువత అందరం కూడా మనం మన కోసం కాకుండా... దేశం కోసం కూడా సేవ చేయాలని అన్నారు. కాగా యువజన ఉత్సవాల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాంప్రసాద్, ఏబీవీపీ కార్యదర్శి గోస్కుల అజయ్, విజయ్, రాజు, తేజ, ఈశ్వర్, సాయి, ఆకాష్, కార్తికేయ, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



## అతివేగం ప్రమాదకరం

**సూర్య, మెట్ పల్లి టౌన్**

గమ్యం చేరుకోవాలని అధిక వేగంతో వెళ్లి ప్రమాదానికి గురి కావద్దని పట్టణ ఎస్సై. చిరంజీవి బుధవారం నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన సదస్సు కార్యక్రమంలో అన్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద చిరంజీవి నిర్వహించిన రోడ్డు ప్రమాదాల నివారణ సదస్సులో మాట్లాడుతూ ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని కోరారు. అలాగే గమ్యం చేరుకోవాలని కార్లు,బైకులు మరియు జీపుల,బస్సుల వారు అతివేగం తో ప్రయాణించవద్దని అన్నారు. బైక్ పై వెళ్లేవారు హెల్మెట్ ను ధరించాలని, అలాగే కారులో వెళ్లేవారు సీట్ బెల్ట్ ధరించి నిబంధనలను పాటిస్తూ నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. గమ్యం చేరుకోవాలని అధిక వేగంతో వెళితే మీ కుటుంబం రోడ్డున పడుతుందని వారు అనాధలుగా మారుతారని అన్నారు. అలాగే డ్రైవర్స్ డే సందర్భంగా డ్రైవర్ల అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



# జింకను చంపింది పులులు కాదు.. కుక్కలు కాదు.. హైనాలు.

## - శుక్రవారం పేటలో కాలు గుర్తుల పరిశీలనలో అటవీశాఖ రేంజర్ నాగయ్య

**సూర్య ముత్తారం**

ముత్తారం మండలంలోని లక్కారం గ్రామ పంచాయతీ పరిధిలోని శుక్రవారంపేట గ్రామ శివారులో సంచరిస్తున్నవి పులులు కాదని, జింకను చంపింది పులులు కాదు.. కుక్కలు కాదని.. హైనాలని తేల్చారు. శుక్రవారం పేటలో జింకను చంపింది హైనాలని, గ్రామాలలోని ప్రజలు, రైతులు భయపడొద్దని బుధవారం లక్కారం, శుక్రవారం పేటలో జంతువుల అడుగుల గుర్తుల పరిశీలనలో అటవీశాఖ రేంజర్ నాగయ్య అన్నారు. పొలాలలో తిరిగిన జంతువులపై వారు పరిశీలన చేశారు. జంతువుల అడుగులు పెద్దపులి, చిరుతపులులవి కావని, అవి హైన జంతువుల వని ఆయన తెలిపారు. హైనాల అడుగులు మూడు ఇంచులు ఉంటావని, పులులవి ఆరించుల వరకు ఉంటావని, ఇక్కడ ఉన్న అడుగుల గుర్తులు మూడించుకులు ఉన్నవని ఇవి హైనా అడుగులని తేల్చారు. హైనాల అడుగులు కూడా కొద్దిగా పెద్దగా ఉంటాయని పెద్దపులి, చిరుతపులులతో పోల్చుకుంటే చిన్నగా ఉంటావని, ఈ అటవీ ప్రాంతంలో పులులు సంచరించే పరిస్థితి ఇప్పుడు లేదని, మండలంలోని ప్రజలు రైతులు ఎలాంటి భయం లేకుండా పొలాల వద్దకు పోవచ్చని ఆయన తెలిపారు. గత కొద్ది రోజులుగా లక్కారం, శుక్రవారం పేట గ్రామాలలో పెద్దపులి వస్తుందని, చిరుతపులులు సంచరిస్తున్నాయని గ్రామంలోని రైతులు ప్రచారం చేయడంతో అలాగే సోషల్ మీడియాలో కూడా వైరల్ కావడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. గత మూడు సంవత్సరాల క్రితం ఇదే అటవీ





ప్రాంతంలో పెద్దపులి వచ్చి ఒక ఆవును చంపి భయభ్రాంతుల గురి చేయడంతో ఇప్పుడు ప్రజలు అదే పులి కావచ్చని భయపడుతున్నారు. కానీ ఎట్టకేలకు అటవీ శాఖ అధికారులు పత్రికలలో వచ్చిన కథనాలకు స్పందించి బుధవారం అడవిలో కలియ తిరిగి అటవీ ప్రాంతాన్ని పరిశీలించి, పులులు కాదని తెలుపటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. నాగయ్య వెంట కూనారం సెక్షన్ ఆఫీసర్ వాయు కుమార్, సిబ్బంది ఉన్నారు. హైనాలు కూడా ప్రమాదకరమైనవని ఈ జంతువుల తోటి కూడా ప్రమాదం పొంచి ఉంటుందని గ్రామాలలోని ప్రజలు చర్చించుకుంటున్నారు.